1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శుక్రవారం | ఫిబ్రవరి 16, 2024 | www.navatelangana.com

అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస వేడుకలు



నవతెలంగాణ -చింతపల్లి

మండలంలోని పోలేపల్లి రాంనగర్ 2లో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఘనంగా అక్షరాభ్యాస వేడుకలు నిర్వహించారు. సూపర్వైజర్ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ చిన్న పిల్లలకు పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా అందించాలని రిజిస్టర్ లో పేరు నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని వారు కోరారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పరిచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పడకండి పద్మ, ఆయా పార్వతమ్మ తల్లులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జరిగే గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి

నేడు జరిగే గ్రామీణ భారత్ బంద్ ను రైతు సంఘాలు జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పెరిక విజయ్ కుమార్ అన్నారు.గురువారం మండలం లోని అంగడి పేట ఎక్స్ రోడ్డులో కార్యకర్తల,రైతు సంఘాల అధ్వర్యంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని భాజాపా ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక,మతతత్వ విధానాలకు ఐక్యంగా ప్రజాసంఘాల అధ్వర్యంలో సమ్మెకు గ్రామీణ భారత్ బంద్ కు పిలుపునిచ్చాయని తెలిపార. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల బాధ్యులు. కక్రు రఘుమారెడ్డి, అంతటి శ్రీను, కొంపల రమణ. కుమార్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బెడ్ షీట్ల తయారీపై సైతం దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

నవతెలంగాణ- నల్లగొండ టౌన్



పంచలు, లుంగీలతో పాటు, బెడ్ షీట్ల తయారీపై సైతం దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మరమగ్గం నేత కార్మికులకు సూచించారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని పద్మా నగర్ లో ఉన్న పవర్ లూమ్ యూనిట్లను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పవర్ లూమ్ నేత ఉత్పత్తి దారులతో మాట్లాడుతూ పవర్ లూమ్ మిషన్లు డయింగ్ , మార్కెటింగ్ , రా మెటీరియల్ ,అమ్మకాలు , గిరాకీ ,లాభాలుతదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక అక్కడ పనిచేస్తున్న నేత కార్మికులతో మాట్లాడారు . అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మరమగ్గాల ద్వారా నేత ఉత్పత్తులు చేస్తున్న నేత కార్మికులందరూ పంచలు, లుంగీలతో పాటు, బెడ్ షీట్ల తయారీ పై సైతం దృష్టి సారించాలని ,వీటిని హాస్పిటళ్ల,ఇతర ప్రదేశాలలో ఎక్కువగా వినియోగించుకునేందుకు అవకాశం ఉన్నందున మంచి మార్కెటింగ్ ఉంటుందని తెలిపారు. కాటన్ తో పాటు, సిల్క్ ఉత్పత్తులపై దృష్టి సారించాలని ఆమె సూచించారు .పవర్ లూమ్స్ ద్వారా మరిన్ని ఉత్పత్తులు చేపట్టి ఆర్థికంగా ఇంకా ఎదిగేందుకు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, చేనేత శాఖ డెవలప్ మెంట్ ఆఫీసర్ రంజిత్ కుమార్,నేత సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త బందుకు యూటీఎఫ్ మద్దతు

- గడియారం సెంటర్లో ఉపాధ్యాయ సంఘాలు నిరసన

నవతెలంగాణ -నల్గొండ టౌన్



నేడు జరిగే కార్మిక సంఘాలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న దేశవ్యాప్త సంపూర్ణ సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ కు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నలగొండ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతుగా గురువారం జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో నిరసన ప్రదర్శననిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనలో డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య మాట్లాడుతూనాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని, విద్యుత్ చట్ట సవరణను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను అమ్మకాన్ని నిపివేయాలని డిమాండ్ చేశారు . కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటానికి పిలుపునిచ్చారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సైదులు మాట్లాడుతూ శుక్రవారం కేంద్ర కార్మిక సంఘాలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్పిసి) సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని అన్నారు. టిపిటిఎఫ్ నాయకులు రత్నయ్య మాట్లాడుతూ ఉద్యోగ భద్రత లేదన్నారు. ఏళ్ళ తరబడి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కొనసాగిస్తున్నారని అన్నారు.నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ కేంద్రం గత పదేళ్ళలో ఆదాయపన్ను స్లాబులను సవరించలేదని, రాయితీ మొత్తాన్ని పెంచలేదని పేర్కొన్నార. అన్ని వస్తువులపై జిఎస్టీ వసూలు చేస్తూ వేతన జీవులపై ఆదాయపన్ను భారాన్ని అధికంగా మోపి, కార్పొరేట్లకు మాత్రం పన్నుల్లో రాయితీలు కల్పించారని ,రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు ఉద్యోగుల ఆదాయపన్ను శ్లాబులు సవరించాలని అన్నారు. నిరసన ప్రదర్శనలోడిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఖుర్షీద్‌మియాటిఎస్‌యుటిఎఫ్ జిల్లా నాయకులు నర్రా శేఖర్ రెడ్డి, బడుగు అరుణ, సంతోషం, నలపరాజు వెంకన్న, గేర నర్సింహ, మురళయ్య, ఎరనాగుల సైదులు, సైదులు, వివిధ మండలాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సక్రమంగా విధులు నిర్వర్తించాలి



- జిల్లా పరిషత్‌చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి
- ఎంపీడీఓ లకు మండలాలు కేటాయింపు

నవతెలంగాణ -నల్గొండ టౌన్

కేటాయించిన ప్రదేశాలలో అధికారులు విధులు సక్రమంగా నిర్వహించాలని జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి అన్నారు.పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జరిగిన బదిలీ పై నల్గొండ జిల్లా కు వచ్చిన 26 మంది ఎంపీడీఓ లకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మండలాలు కేటాయింపు ఉత్తర్వులు అందజేసి మాట్లాడారు. సందర్భంగా జడ్పీ చైర్మన్‌అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎస్ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, అధికారులు రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

మిర్యాలగూడలో ఆయుర్వేద సిద్ధ పారంపర్య సమ్మేళనం

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలో గురువారం తెలంగాణ,ఏపీ, కర్ణాటక రాష్ట్రాల ఆయుర్వేద సిద్ధ వైద్య నిపుణుల సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయుర్వేద సిద్ధ వైద్య నిపుణులు కాళహస్తి మనోహర స్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మనుషుల్లో పిత్తం.. వాతం... కపం అనే దోషాల్లో సమతుల్యత లోపిస్తే రోగాలు చుట్టుముట్టుతాయన్నారు. వాటిని అదుపులో ఉంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్ని మందులు వాడినా తగ్గని రోగాలను ప్రకృతి నిరోధిస్తుందన్నారు. అలాగే ప్రకృతిలోని ప్రతి మొక్కలోనూ ఔషధ గుణాలు ఉంటాయన్నారు. మహిళల గర్భ దోషాలను గరిక ఆకుతో నివారించవచ్చన్నారు. అలాగే గడ్డిచేమంతితో పైల్స్ నయం చేయవచ్చన్నారు. ఆయుర్వేదంతో క్యాన్సర్ బారిన పడిన వారిని సైతం బ్రతికించవచ్చని తెలిపారు. అందుకే ప్రాచీన వైద్యాన్ని ప్రజల మంచి కోసం ఉపయోగించడంతో పాటు భావితరాలకు అందించాలనే సంకల్పంతోనే ప్రత్యేక సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయుర్వేద సిద్ధ పారంపర్య వైద్యులు కృష్ణంరాజు, రవికుమార్, సురేందర్ నాయుడు, సురేష్ ఖాదర్, వాసు, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు తదితరులు ఉన్నారు.

కంటి జబ్బులు ఉన్నవారికి ఉచితంగా ఐ డ్రాప్స్ పంపిణీ

కళ్ళకు సంబంధించిన రుగ్మతలు ఉన్న వారికి శుక్రవారం నాడు యాగ్గర్ పల్లి రోడ్డు లో ఉన్న శుభోదయం కన్వెన్షన్ హాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుండి 6 గంటల వరకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని గురూజీ మనోహర్ స్వామి తెలిపారు.

ప్రభుత్వాస్పత్రిలో ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

నల్గొండ ప్రభుత్వ హాస్పిటల్ నందు శ్రీ సంత్ సేవాలాల్ 285వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టేల శివకుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని పేదలకు, వృద్ధులకు, బాలింతలకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ సంతు సేవాలాల్ గిరిజనుల ఆరాధ్య దైవమని, ఆయన గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ లచ్చు నాయక్, ఇండియా బంజారా సేవ సంఘం రాష్ట్ర సెక్రెటరీ కొర్ర రామ్ సింగ్, తెలంగాణ ఎరకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ, సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్, చిత్రం శ్రీను, విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ అలంపల్లి కొండల్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు వంగాల బిక్షమయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంగూరి సునీల్ కుమార్, నవీన్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: గురువారం చింతపల్లి మండలం లోని బోటి మీది తండ అంగన్వాడి కేంద్రంలో నేనావత్ సుమన్ ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, జీవిత చరిత్ర స్మరించి వారి బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ధర్మబిక్షం గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



- బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్

నవతెలంగాణ -నల్గొండ టౌన్

స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ ఎంపీ బొమ్మగోని ధర్మబిక్షం గౌడ్ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్ అన్నారు. 102 జయంతి సందర్భంగా గురువారం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో క్లాక్ టవర్ సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివారించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన జీవిత చరిత్ర అని పాఠ్యాంశంలో చేర్పించి భావితరాలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేఖల భద్రాద్రి, యువజన నాయకుడు చంద్రశేఖర్ గౌడ్, కారింగు నరేష్ గౌడ్ , చింతల యాదగిరి గౌడ్,కొంపెల్లి రామన్న గౌడ్ ,పుల్లెంల యాదగిరి గౌడ్, మాద శ్రీనివాస్ గౌడ్, గజ్జి నరేష్ యాదవ్, చింతల విజయ్ కుమార్ గౌడ్ ,కారింగ్ శంకర్ గౌడ్, జేరిపోతుల లింగయ్య గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : స్వాతంత్ర్యో సమరయోధులు,మాజీ పార్లమెంటు,శాసనసభ సభ్యులు బొమ్మ గాని ధర్మ బిక్షం102వ జయంతిని గురువారం మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ఈధుల బిక్షం రెడ్డి,చెల్లం పాండురంగా రావు,ఆకుల రఘుమయ్య,గీతాపని వారాల సంఘం నాయకులు ఎరుకల యాదయ్య, కర్నాటి శేఖర్,మాధగోని నరసింహ,కర్నాటి అంజయ్య రాములు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ: స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,మాజీ ఎంపీ,ఎమ్మెల్యే, ప్రజల మనిషి, అనునిత్యం పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడిన ,గీత కార్మికుల గొంతుకై నినదించిన కామ్రేడ్ దర్మాబిక్షం 102వ జయంతి ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్లో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూధర్మ బిక్షం చిన్ననాటి నుండి విప్లవ భావజాలం కలిగి ఉండి దేశ స్వాతంత్రతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల మీద పోరాటాలు చేసిన ఘన చరిత్ర అన్నారు ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మె గ్రామీణ సడక్ బంద్ కార్యక్రమంలో రైతులు, కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా,గీతా పనివారాల సంఘం డివిజన్ కార్యదర్శి కుంభం జయరాములు, నూనె రామస్వామి,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, పట్టణ జులూరి వెంకట్రాములు, ఎండి మైనోద్దీన్,బొడ్డు లక్ష్మయ్య,కాటం గోవర్ధన్,పగిళ్ళ బుచ్చయ్య కిన్నెర బారిములు,పన్నాల శ్రీను, ఏశామోని మల్లేష్,దాసరి రాములు,వి.బక్కయ్య,కావాలి బాల్రాం తదితరులు పాల్గొన్నారు..



బస్టాండ్‌కు రాని ఆర్టీసీ బస్సులు

- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- ప్రైవేట్ వాహనాలు ఆశ్రయించడంతో ప్రమాదానికి గురవుతున్న ప్రయాణికులు

తెలంగాణ- చిట్యాల టౌన్

ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ సంస్థ చిట్యాల లో గత కొన్ని సంవత్సరాల క్రితం బస్టాండ్ ఏర్పాటు చేశారు.. చిట్యాల మండలం నుండి దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా బస్టాండును ప్రయాణికులు ఉపయోగించుకుంటున్నారు .మిర్యాలగూడ ,సూర్యాపేట ,కోదాడ, నార్కట్ పల్లి, నల్లగొండ, యాదగిరిగుట్ట, డిపోలకు చెందిన ఎక్స్ ప్రెస్ బస్సులు బస్టాండ్ కు రావడం వలన ఎంతో ఉపయోగకరంగా ఉండేది. నల్లగొండ ,నార్కట్ పల్లి, యాదగిరిగుట్ట, ఆర్డినరీ బస్సులు బస్టాండ్ కు రావడం వలన గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉండేది, గమ్యానికి క్షేమంగా చేరుకునేవారు.

బస్టాండ్ కు రాని ఆర్టీసీ బస్సులు

గత నెల రోజుల నుండి కోదాడ ,మిర్యాలగూడ, సూర్యాపేట డిపోలకు చెందిన ఎక్స్ ప్రెస్ సర్వీస్ లు హైదరాబాదు నుండి ఆయా డిపోలకు వెళ్లే బస్సులు చిట్యాల బస్టాండ్ కు రాకపోవడంతో దూర ప్రాంతం వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు . ఈ విషయాన్ని ఆయా డిపో అధికారులకు ప్రయాణికులు సమాచారం తెలియజేసినప్పటికీ డ్రైవర్ల నిర్లక్ష్యం వలన బస్టాండ్ కు బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు .కొంతమంది ప్రయాణికులు నార్కట్ పల్లి కి వెళ్లి కోదాడ, మిర్యాలగూడ ,సూర్యాపేట బస్సులను ఆశ్రయించవలసి వస్తుందని ప్రయాణికులు తెలిపారు. సంబంధిత అధికారులు పరిశీలించి బస్టాండ్ కు బస్సులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని ఇందుర్తి మేటి చందాపురం గ్రామానికి చెందిన మహమ్మద్ ఫరీనా బేగం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ గురువారం ఆమె మృతదేహానికి దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి,కుటుంబాన్ని పరామర్శించి ఖర్చుల నిమిత్తం10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఐతగోని అశోక్ గౌడ్,రఘు గౌడ్, మహమ్మద్ మహబూబ్ మౌలాలి,యాసీన్,హుస్సేన్, యూసఫ్, అక్రమ్,అజ్జు,తదితరులు పాల్గొన్నారు.

ముత్తమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ- చిట్యాల టౌన్



పట్టణకేంద్రంలో కాంగ్రెస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య మాతృమూర్తి జడల ముత్తమ్మ అనారోగ్యంతో మరణించింది. గురువారం ఆమె మృతదేహానికి ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు కౌన్సిలర్ బెల్లీ సత్తయ్య, ఎద్దుల పూరి కృష్ణ, మారగోని ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

దేశసంపదను దోచిపెడుతున్న కేంద్ర ప్రభుత్వం

- దోటి వెంకన్న

నవతెలంగాణ- చండూరు

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపేడుతున్నదని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దోటి వెంకన్న అన్నారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని,కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలందరికీ తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోఆ సంఘ: నాయకులు జెల్లా శ్రీను, యాదయ్య, భూతరాజు శీను,సైదులు, దోమలు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన జెడ్పీటీసీ

నవతెలంగాణ - నాంపల్లి



మండలంలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు యశమోని కిరణ్ - శిరీష ల కుమారుడు యశ్వంత్ యాదవ్ పుట్టినరోజు వేడుకల్లో గురువారం నాంపల్లి జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కొండమల్లేపల్లి పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొల్లంపల్లి విష్ణుమూర్తి, మాజీ సర్పంచ్ గుండాల అంజయ్య, మాజీ ఉప సర్పంచ్ వెంకటయ్య, జక్కుల రాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీఫ్లోర్ లీడర్‌గా బీసీని నియమించకుండా అవమానిచింది



- జాజుల లింగంగౌడ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలను బిజెపి తీవ్రంగా అవమానించిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీసీ ముఖ్యమంత్రి అంటూ ప్రగల్బాలు పలికిన బిజెపి ఇప్పుడు కనీసం ఆ పార్టీ శాసనసభ పక్ష నేతగా బీసీ అవకాశం కల్పించకపోవడం చాలా దారుణమైన, అవమానకరమైన విషయమని అన్నారు.ఎన్నికలప్పుడు మాత్రమే బీసీ ఓట్ల కోసమే బీసీ ముఖ్యమంత్రి అంటూ ప్రచారం చేస్తారు తప్ప నిజంగా బీసీల పట్ల ప్రేమ,చిత్తశుద్ధితో కాదని ఎన్నికలయ్యాక బీసీలకు ఎలాంటి అవకాశాలు ఇవ్వదన్న విషయాన్ని బిజెపి రుజువు చేసిందని తెలిపారు.

కన్నుల పండుగగా శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణం

నవతెలంగాణ- వేములపల్లి



మండలంలో ని లక్ష్మీదేవి గూడెం గ్రామంలో శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి ఐదవ వార్షిక కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా దీక్ష స్వాముల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వేకువ జామునే వివిధ రకాల పుష్పాలతో వేద పండితులు సూర్య కుమార్ శర్మ గోపయ్య స్వామి తిరుపతమ్మ అమ్మవార్లకు అలంకరణ నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి వివిధ గ్రామాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో వంద మందికి పైగా జంటలు కళ్యాణంలో పాల్గొన్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు అంతా అమ్మ శరణం, తిరుపతమ్మ శరణం స్వామి శరణం గోపయ్య శరణమని నామ స్మరణంతో మార్మోగాయి. దీక్ష స్వాములు గ్రామ ప్రజల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దీక్షా స్వాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సెమ్స్ ఒలంపియాడ్ నేషనల్ లెవెల్ టాలెంట్ టెస్ట్ లో శ్రీ కృష్ణవేణి విద్యార్థుల విజయ దుందుభి

నవ తెలంగాణ- నార్కట్ పల్లి



మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెంలోని శ్రీకృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు జనవరి 27న నిర్వహించిన సెమ్స్ ఒలంపియాడులో 69 మంది విద్యార్థులు బుధవారం విడుదలైన ఫలితాల్లో ప్రతిభా పురస్కారాలు గెలుచుకున్నారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ డా,, మట్ట చెన్నయ్య గౌడ్ గురువారం అభినందించారు భవిష్యత్తులో నిర్వహించబోయే నేషనల్ లెవెల్ ఎగ్జామ్ లో విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రైవేటు కళాశాలలు నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు

- డిఐఈఓ దస్రు నాయక్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రు నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 53 ప్రైవేట్ జూనియర్ కళాశాలలు ఉన్నాయని అనుమతి పొందిన స్థలంలోనే కళాశాలల నిర్వహణ ఉండాలని, లేనిపక్షంలో తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జిల్లా స్థాయి ప్రతిభా పరీక్షను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ -తిరుమలగిరి సాగర్

ఈ నెల18న ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి ప్రతిభా పరీక్షను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్ అన్నారు.గురువారం తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే జిల్లా స్థాయి టాలెంట్ పరీక్ష కరపత్రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తో కలిసి విడుదల చేశారు .ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్న ప్రతిభా పరీక్షను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమ యొక్క ప్రతిభను పెంచుకొని సామాజిక స్పృహతో విద్యారంగంలో రాణించాలని అన్నారు.జిల్లా స్థాయి టాలెంట్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ పారితోషకాలు బహుమతి అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోతిలాల్. మధు. సునీత. మండల ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ... ఎంపీపీ

నవతెలంగాణ -కొండమల్లేపల్లి

మండల పరిధిలోని కోర్రోని తండా గ్రామంలో గురువారం గ్రామానికి చెందినటువంటి కోర్ర కోటియా నాయక్ కుమారుడు మహేందర్, నికితల వివాహ వేడుకల్లో కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాల్ సింగ్, ఉపసర్పంచ్ నరేందర్, కొర్ర పాండు, కొర్రలోకియా నాయక్, గణేష్, నరేందర్, మంగ్యా నాయక్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి: ఎంపీడీఓ



నవతెలంగాణ -కోదాడరూరల్

రానున్న వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీవో,దొరకుంట గ్రామ స్పెషల్ అధికారి. వెంకన్న తెలిపారు. గురువారం మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో తాగునీటి సమస్య ఉన్నందున మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి వాటర్ ట్యాంకులకు భగీరథ పైపులైన్ కనెక్షన్లను కలిపారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉంటూ వేసవికాలం దృష్ట్యా తాగునీటి సమస్య, పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జీవిత, గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు షేక్. జబ్బార్, మధుబాబు,పాలకి సురేష్,మూట్టేని శ్రీను, కొక్కు రామకృష్ణ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-చిలుకూరు

అక్రమంగా డంప్‌చేసిన 55 క్వింటాల రేషన్ బియ్యం పట్టుకొని పోలీసులు సీజ్ చేసిన ఘటన మండలంలోని బేతవోల్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ సురభి రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం గురువారం తెల్లవారుజామున మండలంలోని బేతవోల్ గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద సిసి రోడ్డు పక్కన బొలిశెట్టి భద్రయ్య ఓపెన్ ప్లాట్‌లో డంపు చేశారన్న సమాచారం అందడంతో ఎస్సై బృందం హుటా హుటానా వెళ్ళగా.. పలువురు అక్కడినుండి పరారయ్యారు. 122 తెల్లని బస్తాలలో ఉన్న బియ్యం సుమారుగా 55 క్వింటాలు ఉంటాయని తెలిపారు. ఎస్సై ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామా జరిపి అట్టిపిడిఎస్ బియ్యాన్ని సీజ్ చేసి బెజవాడ సైదులుపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. అదే గ్రామానికి చెందిన బెజవాడ లక్ష్మీనారాయణ 40 క్వింటాల పిడిఎఫ్ బియ్యం ఇదే గ్రామానికి చెందిన బొల్లు నరసమ్మ ఇంట్లో నిలవ చేయడంతో వాటిని పట్టుకుని సీజ్ చేసి బెజవాడ లక్ష్మీనారాయణపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

నేడు గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి
- రైతు,కార్మిక,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలోమోటార్ సైకిల్ ర్యాలీ

నవతెలంగాణ-సూర్యాపేట

మోడీ ప్రభుత్వ కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం జరిగే గ్రామీణ భారత్ బంద్‌లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు రాజకీయాలకతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్ పిలుపునిచ్చారు. 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని కోరుతూ రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్‌వి కళాశాల నుండి పాత బస్టాండ్, పూల సెంటర్, పి ఎస్ ఆర్ సెంటర్, వాణిజ్య భవన్ , శంకర్ విలాస్ సెంటర్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీకి సంఘీభావం ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడారు. పదేండ్లుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాధాయం పడిపోయి పేదల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందన్నారు. ఆక్స్ ఫామ్ నివేదిక ప్రకారంగా దేశంలో 80 కోట్ల మంది దరిద్ర్యరేఖకు దిగువన మగ్గిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చారిత్రాత్మకమైన రైతాంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాతపూర్వకంగా హామీలు ఇచ్చింది తప్ప హామీలను నేటికీ అమలు చేయకపోగా వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు కట్టపెట్టేందుకు పూనుకున్నదని విమర్శించారు.సహకార రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తుందన్నారు.రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 42 చట్టాలను కుదిస్తూ నాలుగు తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింపజేయాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్ లో 2 లక్షల కోట్లు కేటాయించాలని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే గ్రామీణ భారత్ బంద్ లో పెద్ద ఎత్తున కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, దళిత బహుజన శ్రామిక రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి చామకూరి నరసయ్య, రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు,



సూర్యాపేటలో..

తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకటరెడ్డి, ప్రజాసంఘాల జిల్లా నాయకులుములకలపల్లి రాములు, పోరండ్ల దశరథ, గంట నాగయ్య, పోలబోయిన కిరణ్, భరత్,కొప్పుల రజిత,ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, ఎం రాంబాబు, వల్లపు దాసు సాయికుమార్, ఎల్గూరి గోవింద్, మేకనబోయిన శేఖర్ ,నిమ్మల ప్రభాకర్, గోపగాని రవి, నాగరాజు హరికృష్ణ నవీన్, వేల్పుల వెంకన్న, మండడి రామ్ రెడ్డి, మామిడి సుందరయ్య, అర్వపల్లి లింగయ్య, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, నారాయణ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకుకార్మిక లోకం సిద్ధం

సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు

బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు నిర్వహించ నున్న దేశ వ్యాప్త పారి శ్రామిక,గ్రామీణ బంద్ లో బాగంగా జిల్లాలో లక్షమంది కార్మికులలో సమ్మె ఉద్యేశాన్ని ప్రజలోకి తీసుక పోవడం జరిగిందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు.కేంద్ర కార్మిక, కిషాన్ సంఘాలు, రాష్ట్ర ఉద్యోగ కార్మిక సంఘాలు జాయింట్ గా చేపట్టుతున్న పట్టణ, గ్రామీణ ప్రాంతాల లో ఇంటి ఇంటికి కరపత్రాలు పంపిణీ తో పాటు పారిశ్రామిక వాడల్లో సమ్మె నోటీసులు, ఆశ, అంగని వాడి టీచర్స్, హమాలీ, భవన నిర్మాణ రంగం కార్మికులు, ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికులు,ప్రభుత్వ రంగం లోని అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులు ,పబ్లిక్ సెక్టార్ కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెకు సిద్ధమవుతున్నారని వివరించారు.ఈ సందర్భంగా జిల్లాలో జాయింట్ యాక్షన్ ఆధ్వర్యం 475 గ్రామ పంచాయితీల్లో ప్రచారం,47 యూనియన్ల లలో జనరల్ బాడీలు, లక్ష పైగా కరపత్రాలు,50 వేల సంతకాల సేకరణ చేయించడం జరిగిందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిజేపి ని ఓడించాలని ,దేశాన్ని కాపాడాలని లక్ష్యం తో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల. 16 న జరిగే పారిశ్రామిక గ్రామీణ బంద్ లో అన్నీ రంగాల కార్మికులు, ఉద్యోగులు, పాల్గొంటున్నారని తెలిపారు.

ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో..

కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16 న జరిగే కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని ఐఎన్‌టీయూసీ జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు కాసర్ల శ్రీనివాసరావు,జిల్లా కార్యదర్శి వల్లపు దాసు రాజు లు అన్నారు.గురువారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఆ యూనియన్ జిల్లా కార్యవర్గం సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలు పరిష్కరించలేదని విమర్శించారు. భారతదేశం వెలిగిపోతుందని అచ్చే దిన్ ఆగయా, విశ్వ గురువు, ఆత్మనిర్భర్, భారత్ మేకింగ్, ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన ఏమి ఒరిగింది లేదని ఆరోపించారు. ఈ సమావేశంలో టౌన్ అధ్యక్షులు వల్దాసు శ్రీను, ఆలేటి మాణిక్యం, భీమపంగు శంకర్, కాసర్ల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయండి

వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

మోతె :కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ కూలీ, రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ రంగ పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఫిబ్రవరి 16న నిర్వహించే గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపు నిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ లో ఆ సంఘం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్, భవన నిర్మాణ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్మిక,కర్షక ఐక్యతసభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ వ్యవసాయ, సహకార రంగాలను కూడా కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి పెద్ద కుట్రలు చేస్తుందని విమర్శించారు. అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎత్తివేయాలనే కుట్రలో భాగంగా అనేక తప్పుడు పద్ధతులు అనుసరిస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. ఈ నెల 16న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామీణ బంద్ ,సమ్మెను కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు గుంట గాని ఏసు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకురాలు జంపాల స్వరాజ్యం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చిట్యాల రవిచంద్ర, మండల అధ్యక్షులు బొమ్మగాని వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు, భవన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు రంగయ్య, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు దోసపాటి శ్రీను,నాయకులు ఎస్ కే సైదులు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : ఈ నెల 16న జరుగు గ్రామీణ భారత్ బంద్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం పట్టణం లోని సీపీఐ(ఎం) కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశం వారు పాల్గొని మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు పూర్తయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ, కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం రేపు జరిగే గ్రామీణ భారత్ బంధు కార్మికుల సమ్మెలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో



మోతెలో..

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, ఏఐటిసి జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాస్ ,ఐఎన్ టియుసి టౌన్ కార్యదర్శి పాలూరు సత్యనారాయణ, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వి నరసింహారావు,సిఐటియు టౌన్ కార్యదర్శి ఎం ముత్యాలు, సిపిఐ టౌన్ కార్యదర్శి షేక్ లతు ,అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎస్ : హమాలీ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని స్కీం వర్కర్లను కార్మికులను గుర్తించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని సీఐటీయూ మండల కన్వీనర్ యాతాకుల వెంకన్న కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో సమ్మె నేపథ్యంలో కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజు పెరుగుతుంటే కార్మికుల వేతనాలు పడిపోతున్నాయని పని గంటలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అబ్బగాని బిక్షం గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు బండారి సైదులు, మాతంగి నాగయ్య ,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కోడూరు మల్లయ్య, సిఐటియు నాయకులు గిలకత్తుల వెంకన్న ,ములకలపల్లి వెంకన్న బోళ్ల లక్ష్మయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-మునగాల

మండల పరధిలోని నారాయణ గూ డెం.రేపాల.గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే పద్మావతి నిధుల నుంచి మంజూరైన రూ.10లక్షలతో సిసి రోడ్డు పనులకు శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా రేపాల ఎంపిటిసి సోంపంగు మోహన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గ్రామాభివృద్ధి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దారు ఆంజనేయులు, ఎంపిటిసి మిట్టగణ్పులగు రోజ, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, నారాయణ గూడెం పంచాయతీ కార్యదర్శి రజిత, మాజీ సర్పంచ్ గోపిరెడ్డి వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు వరికల రమేష్, పనస విజయ్, మొగిచెర్ల రాజేష్, గండు జితేందర్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ లక్ష్మి

నవతెలంగాణ-నేరేడుచర్ల

పాలకీడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జి. లక్ష్మి బాధ్యతలు బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య గోపాల్, నాయకులు బుజ్జి మోతిలాల్, డెక్కన్ సిమెంట్ డీజీఎం నాగమల్లేశ్వరరావు, ఎంపీఓ ఏ.దయాకర్, ఏపీవో రాజు, కార్యాలయ సిబ్బంది టైపిస్టు పిచ్చయ్య, తడితరులు పాల్గొన్నారు.

నేడు జరిగే కనకదుర్గమ్మ జాతరను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చిలుకూరు

నేడు జరిగే కనకదుర్గమ్మ జాతరను అన్ని పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కనకదుర్గమ్మ దేవాలయ కమిటీచైర్మెన్ పారేపల్లి ఉపేందర్ అన్నారు గురువారం మండలంలోని జర్రిపోతులగూడెం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి మహాశివరాత్రికి ముందు కనకదుర్గమ్మ జాతరను గ్రామంలో ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు . ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోకక తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచి నలబోలు సుజాత శ్రీనివాసరెడ్డి ఎంపిటిసి మద్ది పద్మ వెంకటరెడ్డి ఉపసర్పంచి చెన్నకేశవ కావేరి వెంకటేశ్వర్లు గుడి కమిటీ మాజీ చైర్మన్ ఆర్ వెంకటరెడ్డి హనుమంతరావు కల్లు సత్యనారాయణ ఉపేంద్ర చారి విలాసకవీ నిర్మల దేవాలయ ప్రధాన అర్చకులు యోగానంద చార్యులు పాల్గొన్నారు.



పుల్వామా అమర జవాన్లకు నివాళులు

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రంలో పుల్వామా అమర జవాన్లకు సంఘీభావంగా బుధవారం జనవేదిక ఆధ్వర్యంలో ఘనంగా కొవ్వొ త్తుల ర్యాలీ నిర్వహించి నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా జన వేదిక కన్వీ నర్ సిహెచ్ సీతారాం మాట్లాడుతూ స రిగ్గా ఐదు సంవత్సరాల క్రితం పుల్వా మా అమర జవాన్ల పై ఉగ్రవాదులు దా డులు నిర్వహించారని గుర్తుచేశారు. ఈ మెరుపు దాడిలో వీరమరణం పొం దిన 43 మంది సిఆర్పిఎఫ్ అమర జ వాన్ల ప్రాణ త్యాగం వెలకట్టలేనిదని తె లిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏ ఎ స్ఐ నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది నిరంజన్ ,సత్యనారాయణ రెడ్డి జన వేదిక సభ్యులు శర్మ,చింతకాయల ఎల్ల య్య, గరపాకుల సతీష్, అయితరాజు వీరు, పసుపులేటి సందీప్, సిరికొండ అ జయ్, కుందూరు విజయ్, సాయి, గణే ష్, పాలబిందెల కిరణ్, అనిల్, చింతకా యల వెంకటేష్, పాల్గొన్నారు.

రూరల్ ఎస్సైకి ఘన సన్మానం

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టడంతో మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన కుక్కడపు నాగరాజు, సైదులు బ్రదర్స్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి సీఐగా డి.శ్రీను

నవతెలంగాణ- తుంగతుర్తి

తుంగతుర్తి సీఐగా మల్టీజోన్ నుండి బదిలీపై వచ్చిన డి.శ్రీను గురువారం తుంగతుర్తి సర్కిల్ స్టేషన్ నందు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సీఐగా పని చేసిన బ్రహ్మ మురారి బదిలీపై నల్లగొండకు వెళ్లారు.ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది వారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు నూతన సిఐ డి.శ్రీను మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు.ప్రజలు,ప్రజా ప్రతినిధులు కూడా సహకరించాలని కోరారు..

సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-తుంగతుర్తి

బంజారాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ గిరిజనులకు ఇలవేల్పని పలువురు అన్నారు. గురువారం మండల కేంద్రంలో సంతు సేవాలాల్ 285 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రభలంగా ఉన్న అపోహలు మూఢనమ్మకాలను తొలగించడానికి కృషిచేసిన మహనీయుడని అన్నారు. ఆయుర్వేదం ,ప్రకృతి వైద్యంలో తన జ్ఞానాన్ని ఉపయోగించి ఇతరులకు సేవ చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషోర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఓరుగంటి సత్యనారాయణ గిరిజన సంఘం నాయకులు భాస్కర్ నాయక్ ,దేష్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పాలకీడు: కాంగ్రెస్ ప్రభుత్వంలో గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవలాల్ మహారాజ్ జయంతికి ప్రత్యేక గుర్తింపు లభించిందని ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని చెరువు తండలో సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బుజి మోతిలాల్ నాయక్, స్థానిక ఎస్సై లక్ష్మీనరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బాణావతు సైదా నాయక్, డెక్కన్ సిమెంట్ సిజిఎం నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్ నగర్: పట్టణ పరిధిలోని రామస్వామి గట్టు వద్ద బంజారా భవనంలో గురువారం లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మాలోత్ నాగు నాయక్ ఆధ్వర్యంలో లంబాడాల ఆరాధ్య దైవమైన సంతు సేవాలాల్ 285 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భూక్య కోటియా నాయక్ ఉద్యోగ సంఘాల నాయకులు సైదా నాయక్ మఠంపల్లి జడ్పిటిసి కొండా నాయక్ హాజరై సంతు సేవాలాల్ ఉత్సవాల ప్రాధాన్యతను వివరించారు ఈ కార్యక్రమంలో జగన్ నాయక్ వెంకట్రాం నాయక్ మాలోత్ సుజాత సక్రు నాయక్ బానోత్ నాగు నాయక్ పూజారి బానోతు నాగేశ్వరరావు రవీందర్ పాండు నాయక్ పాల్గొన్నారు.

తక్షణమే వంటగది నిర్మాణం పూర్తి చేయాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ



నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో వంటగది లేక ఆరు బయటనే మధ్యాహ్న భోజనం వండుతూ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే వంటగది నిర్మాణాన్ని పూర్తి చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. ఆదర్శ పాఠశాలలో సుమారు 300 మంది పిల్లలు చదువుతున్నా వారికి వంటగది నిర్మాణం పూర్తి కాకపోవడంతో ఎండకు గాలికి ఉండటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వారికి ప్రభుత్వం వంటగ్యాస్ ఇవ్వాలని, అదే విధంగా నెలలు తరబడి వారు బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే నెల నెల వంట బిల్లులు ఇవ్వాలన్నారు. గుడ్డుకు ఎనిమిది రూపాయలు చొప్పున ఇవ్వాలని అదేవిధంగా గతంలో ఇచ్చినటువంటి ప్రభుత్వం వంట వారికి మూడు వేలు గుర్తింపు కార్డులు ఇవ్వాలి గ్రామాలలో రాజకీయ వేధింపులు తగ్గించాలని అన్నారు. నేడు జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మధ్యాహ్నం భోజన కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన నాయకురాలు సరస్వతి రేణుక ఎల్లమ్మ మానస శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ బడ్జెట్ రూ.74.80 కోట్లు



నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ మున్సిపాలిటీకి సంబంధించిన బడ్జెట్‌ను గురువారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన బడ్జెట్ సమావేశంలో కౌన్సిలర్‌లు ఆమోదించారు. చైర్ పర్సన్ సామినేని ప్రమీల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మొత్తం రూ74.80 కోట్లతో అధికారులు బడ్జెట్ అంచనాలు ప్రతిపాదించారు. ఇందులో వివిధ రూపాలలో వచ్చే ఆదాయం 37.4 కోట్లు కాగా, అభివృద్ధి పనులు, వ్యయం కోసం 37. 4 కోట్లు ప్రతిపాదించారు. మిగులు బడ్జెట్ ఏమి లేదు. అధికారులు ప్రతిపాదించిన వ్యయాల లో పట్టణంలో పచ్చదనం పెంపొందించేందుకు 2.42 కోట్లు. సీ సీ రోడ్లు, డ్రైనేజ్ లు, ఇతర అభివృద్ధి పనుల కోసం 17.55 కోట్లు. పారిశుద్ధ్య నిర్వహణ కోసం 2.68 కోట్లు. విద్యుత్ బిల్లు ల చెల్లింపులు 0.95 కోట్లు. సిబ్బంది జీతభత్యాల కోసం 6. 35 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ప్రతిపాదించారు. ఈ బడ్జెట్ ప్రతిపాదనలకు సభ్యులు ఏకగ్రీవంగా తమ ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర రావు, కమీషనర్ రమాదేవి, పలువురు సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లైబ్రేరియన్ ఉద్యోగానికి యువతి ఎంపిక

నవతెలంగాణ-నాగారం

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గురుకుల స్కూల్ లైబ్రేరియన్ ఫలితాలలో మండల పరిధిలోని పస్తాల గ్రామానికి చెందిన వేముల ధనలక్ష్మి లైబ్రేరియన్ ఉద్యోగం సాధించింది. వేముల ధనలక్ష్మి ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకుంది. ఈ సందర్భంగా పస్తాల గ్రామస్తులు లైబ్రరీ ఉద్యోగం సాధించిన ధనలక్ష్మిని గురువారం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందించారు. సన్మానించిన వారిలో మల్యాల అశోక్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ధర్మబిక్షం జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

నవతెలంగాణ- సూర్యాపేటకలెక్టరేట్

ధర్మబిక్షం జీవిత పుస్తకంలోని ప్రతి పేజీ ప్రతి మాట ప్రతి అక్షరం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 102వ జయంతి సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ నవాబుపై ప్రజాసైన్యంతో తిరుగుబాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ధర్మభిక్షం అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, గీత పనివారాల రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ములకలపల్లి రాములు,ఎఐటియుసి ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్ మట్టపల్లి సైదులు,ఖమ్మంపాటి రాము, దీ కొండ శ్రీనివాస్, రేగటి లింగయ్య, బూర రాములు, పోలగని రవి గోపగాని రవి వాడపల్లి గోపి వాడపల్లి ప్రభాకర్తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : స్వాతంత్ర్య సమరయోధులు,మాజీ ఎంపీ,ఎమ్మెల్యే,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుగులోతు రాజారాం నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు బొంకూరి శ్యాంసుందర్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్మబిక్షం 102వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.ఈ మేరకు ధర్మబిక్షం బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు మరవలేనివని,కమ్యూనిస్టు నాయకుడిగా సబ్బండ వర్గాలు,పీడత ప్రజల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు,త్యాగాలు చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బొంకూరి రమేష్,ఎం వెంకన్న,సైదులు, రాకేష్,లక్ష్మయ్య,మల్లేష్,నాగరాజు,శ్రీకాంత్,కిరణ్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రాఘవేంద్రలో ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ- తిరుమలగిరి

మండల కేంద్రంలో వంగపల్లి నరసయ్య ఫంక్షన్ హాల్ లో గురువారం శ్రీ రాఘవేంద్ర జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ నెల్లుట్ల రాజు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకుని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలన్నారు. అలాగే పోటీ ప్రపంచంలో విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే చదివిన చదువుకు సార్ధకత ఉంటుందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వీరన్న, సైదులు, సురేందర్, లింగయ్య, యాకన్న , వేమన మరియు విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌కు ఏఎస్ఐగా పదోన్నతి

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో ఇంటిలిజెన్స్ హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న మహానందారెడ్డి ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. గురువారం పట్టణంలోని ఆయన నివాసంలో పోలీసు అధికారులు, సిబ్బంది మహానందరెడ్డిని అభినందించారు. మహానంద రెడ్డి విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ అందరి మన్ననలను పొందారు. ఏఎస్ఐగా పదోన్నతి పొందడం పట్ల మిత్రులు, బంధువులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండలు, నరసింహారావు, సలిగంటి మురళి తదితరులు పాల్గొన్నారు.



పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-బొమ్మలరామారం

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని మేడిపల్లి గ్రామానికి చెందిన యాదగిరికి గుండె చికిత్స నిమిత్తం ఎల్‌ఓసి రెండు లక్షల 50 వేల చెక్కును గురువారం బీర్ల ఐలయ్య సదరు కుటుంబ సభ్యులకు అందజేసి మాట్లాడారు. నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వెంటఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సుర్విబిక్షపతి, ఎంపిటిసి హేమంత్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముడుగుల కుమార్, ఈశ్వర్, నాగిళ్ల దశరథ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్లు, సిబ్బంది తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్యని ఆయన నివాసం వద్ద కలిసి వినతి పత్రం అందజేశారు. సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని పంచాయతీ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గ్యాదపాక రమేష్ ,పంగ ప్రవీణ్, యాదగిరిగుట్ట మండల గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం నాయకులు బాలరాజు, శ్రీను రాంనర్సయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ బంద్, సమ్మెను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా
- నేడు దేశవ్యాప్త గ్రామీణ బంద్, సమ్మెకు పిలుపు



భువనగిరి రూరల్‌లో..

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మోడీ ప్రభుత్వ కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు జరిగే గ్రామీణ భారత్ బంద్, సమ్మెలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. గురువారం భువనగిరిలో సుందరయ్య భవన్‌లో జరిగిన సీపీఐ(ఎం) భువనగిరి మండల కార్యదర్శివర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాధాయం పడిపోయిందన్నారు. పేదల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని, ప్రభుత్వ లెక్కల ప్రకారం దేశంలో 80 కోట్ల మంది దారిద్ర్యరేఖకు దిగువన మగ్గిపోతున్నారని ఆయన తెలిపారు. ఉపాధి హామీ కార్మికులకు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజుకూలీ రూ.800 ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారత గ్రామీణ బంద్, సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని నర్సింహ్మా కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మా, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, పల్లెర్ల అంజయ్య, కొండా అశోక్, కొండమడుగు నాగమణి లు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలు సమ్మెలో పాల్గొనాలి: సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నేడు జరిగే దేశ వ్యాప్త సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న స్వీపర్స్ జిల్లా సమస్యలపైన కలెక్టరేట్ ఏఓ జగన్‌కి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల కోసం పనిచేస్తుంది తప్ప పేదలు, కార్మికులు రైతుల కోసం కాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కార్యాలయాల స్వీపర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు కౌసల్య,శంకరమ్మ, జిల్లా కోశాధికారి తేజ,జిల్లా నాయకులు మల్లేష్ లు పాల్గొన్నారు.

భువనగిరి:

కేంద్ర బిజెపి ప్రభుత్వం మతతత్వ కార్పొరేట్ విధానాలు వ్యతిరేకిస్తూ 16న శుక్రవారం జరిగే సార్వత్రిక బంద్ కు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు అని ఈ బంద్‌లో నిరుద్యోగ యువత అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ బుధవారం ఒక ప్రకటన విజ్ఞప్తి చేశారు. ఈ విధానాలన్నీ దేశ ప్రజలు వ్యతిరేకించాలని శుక్రవారం జరిగి సార్వత్రిక బంద్ లో ప్రజానీకం నిరుద్యోగులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఆలేరుటౌన్:

2024 ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె భారత్ బంద్ లో రైతులందరూ పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని, ఏఐకే (అఖిల భారత కిసాన్) సంఘం ఆలేరు మండల కమిటీ సభ్యులు బండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆలేరు మండలం శ్రీనివాస్ పురం గ్రామంలో గురువారం రైతులతో కలిసి సమ్మె కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పి రాములు, బి భాస్కర్, జి అంజయ్య, సిహెచ్ స్వప్న, పి కనకయ్య ,జి అంజయ్య, తదిరులు పాల్గొన్నారు. అలాగే ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపి ప్రభుత్వం పతనం తప్పదని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ అన్నారు. ఆలేరు మండలం పటేల్ గూడెంలో గురువారం రైతు సంఘం నాయకులు బండ శ్రీనివాస్ తో కలిసి వ్యవసాయ, ఇతర అనుబంధ కార్మికులని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపియం సీనియర్ నాయకులు బీమగాని నర్సయ్య ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భారత్ బంద్ విజయవంతం కోరుతూ బైక్ ర్యాలీ..

దేశవ్యాప్తసార్వత్రిక సమ్మె భారత్ బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ ఎస్‌కేయం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో



భువనగిరి రూరల్‌లో..

గురువారం ప్రధాన రహదారి పైన బైకు ర్యాలీ నిర్వహించి, బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచకొండ జనార్దన్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి రాజయ్య, రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు ఉప్పలయ్య ,ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి చెక్క వెంకటేష్ ,సిపియుఎస్ఐ జిల్లా కార్యదర్శి సుంచు దేవయ్య, సిఐటియు పట్టణ కన్వీనర్ మొరిగాడి రమేష్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్, బెజాడి కుమార్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సుధగాని సత్యరాజయ్య, సిఐటియు మండల కన్వీనర్ సంఘి రాజు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుప్పటి వెంకటేష్, పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ ,సిపిఐ పట్టణ కార్యదర్శి గొట్టి పాముల శ్రీనివాసరాజు, గాదపాక కిష్టయ్య, అరుణోదయ అంజిబాబు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకుల గనగాని మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

రామన్నపేట:

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రామన్నపేట మండల కేంద్రంలో సమ్మె వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రామన్నపేట,



ఆలేరుటౌన్‌లో..

మోత్కూర్ మండల కార్యదర్శులు ఉట్కూరి నరసింహ, అన్నెపు వెంకట్, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు గోరిగే నరసింహ, ఏఐటీయూసీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివరాత్రి సమ్మయ్య, బత్తుల సత్యనారాయణ, మోటే నగేష్, చిన్నం రమేష్, గొరిగే రవి, ఎలిగే అచ్చులు, పెంటయ్య, రచ్చ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ:

నేటి గ్రామీణ బంద్, సమ్మె నోటీసును తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ అండ్ యూనియన్ అధ్యక్షులు పైళ్ల గణపతి రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవోకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ భారత్ బంద్‌లో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులందరూ పాల్గొంటారని తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల గ్రామ పంచాయతీ సిబ్బంది లలిత రేణుక నరసమ్మ లక్ష్మమ్మ పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి:

నేడు దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ బంధు భారత్ బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం మండల కార్యదర్శి కోట రామచంద్ర రెడ్డి మంచాల మధు అన్నారు. గురువారం పురపాలక కేంద్రం పెద్దన్న భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం మండల కార్యదర్శ పగిల లింగారెడ్డి ప్రసాదం విష్ణు గూడూరు బుచ్చిరెడ్డి పత్తి బిక్షపతి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

చౌటుప్పల్:

నేడు దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం మున్సిపల్ కేంద్రంలో సీఐటీయు, బీఆర్‌టీయు, ఐఎన్‌టీయుసీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్లను ముస్తాబుచేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, ఐఎన్‌టీయుసీ డివిజన్ అధ్యక్షులు లగ్గోని వెంకటేశ్‌గౌడ్ మాట్లాడారు. మోడి ప్రభుత్వం నల్లధనాన్ని బయటకు తీసుకువచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు వేస్తామని చెప్పి పది సంవత్సరాలు అవుతున్నా వేయకపోవడంతో ప్రజలు మోడి మాటలు వట్టి మాటలేనని అనుకుంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వల్ల కార్మిక, రైతు, వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సమ్మెలో పరిశ్రమలు, భవన నిర్మాణ, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజనం, ట్రాన్స్‌పోర్టు, ఆటో, మహిళలు తదితర రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు, రవీందర్, బాలాజీ, రఘుపతి, పాలకుర్ల వెంకటయ్యగౌడ్, ఎమ్‌డి.రఫీ పాల్గొన్నారు.



కలెక్టరేట్‌ను సందర్శించిన ఎన్‌హెచ్‌ఆర్సీ సభ్యురాలు

- స్వాగతం పలికిన కలెక్టర్ హనుమంతు కె జెండాగే

నవతెలంగాణ-భువనగిరి రూరల్

జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు సాయని విజయభారతి గురువారం యాదాద్రి భువనగిరి కలెక్టరేట్‌ను సందర్శించగా జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండాగే ఆమెకు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, రాచకొండ కమిషనరేట్ భువనగిరి డిజిపి రాజేష్ చంద్రలు ఆమెకు స్వాగతం పలుకగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మహాత్మ జ్యోతి రావు పూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. అలాగే ఆలేరు మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర రెసిడెన్షియల్ (రాజపేట) పాఠశాలను ఆమె తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. తరగతి గదులను పరిశీలించి బోధనా విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అవరణలోని వెల్నెస్ సెంటరులో రిజిస్టర్లను తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న వైద్య సహాయం వివరాలను, మందులను, మెడికల్ కిట్స్ పరిశీలించారు. మెనూ గురించి విద్యార్థులను అడిగి స్వయంగా కిచెన్‌లో వంటలను, వారికి వడ్డించిన విధానాన్ని పరిశీలించారు. స్నానపు గదులు, టాయిలెట్స్ పరిశీలించారు. రాత్రి సమయంలో రక్షణగా ఎంతమంది ఉంటారనేది అడిగారు. ఈ కార్యక్రమంలో ఎన్.హెచ్.ఆర్.సి ఇన్స్పెక్టర్ అరుణ్ త్యాగి, రెవెన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్యలు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన చింతల

నవతెలంగాణ-భువనగిరి రూరల్



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి లక్ష్మిల కుమారుడు లోహిత్, రాజ్ పుష్ప కన్స్ట్రక్షన్ ఎండి పారుపాటి మహేందర్‌రెడ్డి రాధారెడ్డిల కూతురు భవానిల వివాహం జూమైరహ గల్ఫ్ ఆఫ్ బెహరన్ రిసార్ట్‌లో నిర్వహించగా ఈ వివాహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

డిప్యూటీ తహసీల్దారుగా ప్రదీప్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్ బాధ్యతలు స్వీకరించగా, గురువారం మీసేవ ఆపరేటర్స్ బదిలీపై వచ్చిన డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్ని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీసేవ ఆపరేటర్లు శ్రవణ్ కుమార్, స్వామి, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

దాతలు ముందుకు రావడం అభినందనీయం

- జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండాగే

నవతెలంగాణ-భువనగిరి రూరల్



సమాజహిత కార్యక్రమాలకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టరు హనుమంతు కే జెండగే అన్నారు. గురువారం కలెక్టరేటు కాన్ఫరెన్స్ హాలులో పదవ తరగతి పరీక్షలకు ప్రత్యేక తరగతుల నిర్వహణలో విద్యార్థులకు అల్పాహార పంపిణీ కార్యక్రమానికి ఆర్థిక తోడ్పాటు అందించేందుకు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున 4 లక్షలు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంపా నాగేందర్ తల్లి, మంచాల సరోజనమ్మ పేరు మీద ఒక లక్ష రూపాయలు, ఆత్మకూర్ మండలంలోని సోనాలికా షోరూమ్ వారు 25 వేల రూపాయల చెక్కులను జిల్లా కలెక్టరు సమక్షంలో జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు అల్పాహారం పథకం అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆర్థిక సహాయం అందించడంలో ముందున్న జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఏ భాస్కరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణరెడ్డి లను అభినందించారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సెక్రటరీ పి నాగభూషణం మాట్లాడుతూ ఇలాంటి ఉపయోగకరమైన కార్యక్రమాలలో ముందుంటామని, ధాన్య కొనుగోళ్లలో జిల్లా యంత్రాంగం అందించిన తోడ్పాటుతో రైతుల నుండి ధాన్యం కొనుగోళ్లు పక్కాగా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులను జిల్లా కలెక్టరు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డీ, రైస్ మిల్లర్స్ ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

జలాల సాధనకు పోరాటాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

పిల్లాయిపల్లి కాల్వలోకి గోదావరీ జలాల సాధన కోసం ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. గురువారం పంతంగి గ్రామంలో ఇంటింటికి సీపీఐ(ఎం) విరాళాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పోచంపల్లి, చౌటుప్పల్ మండల ప్రాంత ప్రజలు మూసి నీటితో వ్యవసాయం చేస్తున్నారని. మూసి విషపునీరు అని తెలిసినా గత్యంతరం లేక అవే నీటితో వ్యవసాయం ఇతర పనులు చేసుకుంటున్నారన్నారు. అదేవిధంగా మూసీ నీటితో పోచంపల్లి,చౌటుప్పల్ ప్రాంత ప్రజలు సాగు చేస్తున్నా బస్వాపూర్ రిజర్వాయర్ లింకు కాల్వ ద్వారా పిల్లాయిపల్లి కాల్వలోకి గోదావరి జలాలను అందిస్తే ఈ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన సాగునీరు అందుతుందని అన్నారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా మూసీపై సమగ్రమైన అంచనా వేసి అధ్యయనం చేసి చౌటుప్పల్ ప్రాంతాన్ని కాలుష్య రహిత ప్రాంతంగా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గంగదేవి సైదులు డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ మండల కార్యదర్శివర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి పంతంగి శాఖ కార్యదర్శి అంతటి అశోక్ గౌడ్ మండల నాయకులు చీరిక అలివేలు,రత్నం శ్రీకాంత్, సిద్ధగొని శ్రీకాంత్, భగత్ పాల్గొన్నారు.

కూరెళ్ల విఠలాచార్యను సన్మానించిన ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ-రామన్నపేట



సాహిత్య రంగంలో విశిష్ట సేవలను గుర్తించి డా. కూరెళ్ల విఠలాచార్యకు కేంద్ర ప్రభుత్వం పద్మ శ్రీ పురస్కారం ప్రకటించిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం మండలంలోని వెల్లంకి గ్రామంలోని ఆచార్య కూరెళ్ల గ్రంథాలయంలో డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యను ఘనంగా సత్కరించారు. విఠలాచార్య సేవలు సాహితీ లోకానికి స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా వేముల వీరేశం అన్నారు. మారుమూల గ్రామంలో లక్షలాది అరుదైన అపురూపమైన పుస్తకాలతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి దిగ్విజయంగా నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, గ్రామ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, గ్రంథాలయ ట్రస్ట్ చైర్మన్ కూరెళ్ళ నరసింహ చారి, నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, మాజీ సర్పంచ్ పున్న నరసింహ, పున్న రమేష్, గుత్త నరసింహారెడ్డి, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, ఎడ్ల సురేందర్ రెడ్డి తదితరులున్నారు.

తిరుమలాపూర్‌లో స్వచ్ఛ భారత్

నవతెలంగాణ-తుర్కపల్లి



మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ మండల తాసిల్దార్ దేశ్యానాయక్ గ్రామస్తులు సన్మానం చేశారు. అనంతరం వారం రోజులుగా జరిగిన పనులపై సమీక్ష నిర్వహించారు. ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న టాయిలెట్స్ లను త్వరలో పనులు చేపట్టాలని, పంచాయతీ కార్యదరికి సూచించారు. గ్రామంలో తాగునీటి కొరత లేకుండా పాఠశాలకు అంగన్వాడి సెంటర్లకు టాయిలెట్స్ కావలసిన మౌలిక వసతులు కల్పించే విధంగా పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్ ,పంచాయతీ కార్యదర్శి జ్యోతి ,ఏఈఓ ఉమారాణి ,మాజీ సర్పంచ్ అయినాల చైతన్య, మహేందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి, దొరికిన వెంకటేష్, వంగ కరుణాకర్ రెడ్డి ,వంగ నరసింహారెడ్డి, అంగన్వాడి టీచర్లు ఆరే అనిత, తునికి సునీత, ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్ కె హుస్సేన్, ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-భువనగిరి



పట్టణ పరిధిలోని రాయగిరి వద్దగల సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో గురువారం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొబైల్ మెడికేర్ యూనిట్ కార్యక్రమంలో భాగంగా 60 ఏళ్లు పైబడ్డ పెద్దలకు ఉచిత వైద్యం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్ల జయశ్రీ వైద్య బృందం సేవలు అందించారు. 47 మందికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మెన్ దిడ్డి బాలాజీ, సభ్యులు, ఎస్వీ ఉపేందర్, ఎస్వీ స్పందన, వివేక్ పాల్గొన్నారు.

ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు

నవతెలంగాణ-అడ్డగూడూర్



మండలంలోని చౌల్లరామారం గ్రామపంచాయతీ ఆవరణలో ప్రత్యేక పారిశుద్ధ వారోత్సవాలు సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు నెంబర్, కో ఆప్షన్ సభ్యులు పదవి విరమణ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సర్పంచ్ నిమ్మన గోటీ జోజి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, ఉప సర్పంచ్ మందుల లక్ష్మి, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, వార్డు నెంబర్లు తోట భాస్కర్ రెడ్డి, మందుల కిరణ్, నన్ను బోతు మౌనిక, గూడెల్లి రేణుక, కోఆప్షన్ సభ్యులు తోట రవీందర్, దుంతోజు స్వప్న, పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ గౌరవాధ్యక్షులు తోట మదన్మోహన్, ఖమ్మంపాటి సోమన్న, అల్లం వెంకన్న, యాస వెంకట్ రెడ్డి, చింతల శ్రీనివాస్, షీలా ఐలమల్లు, ఖమ్మం పాటి మోగులయ్, చిలుక ప్రభాకర్, ఖమ్మం పాటి మధు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మందుల సోమన్న పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం మందనపల్లి గ్రామం లో గురువారం గ్రామ అభివృద్ధి పనులలో భాగంగా ఎంజి ఎన్ ఆర్ ఈజీఎస్ నుండి మంజూరైన నిధులతో 11 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు, ఎంపీపీ గంధమల్ల అశోక్, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, గ్రామ ప్రత్యేక అధికారి దీప్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ మహేందర్, ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోండ్రోజు వెంకటేశ్వరరాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఊట్కూరి సురేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నోముల వెంకటేష్, కడకంచి పద్మరాజు, గ్రామ మాజీ సర్పంచ్ లు కోటగిరి పాండరి ,సుంచూ యాఖుబ్ ,ఊట్కూరి అంజయ్య, దోప్ప మహేష్, ఊట్కూరి నరేందర్, కుర్రిసాయి, ఎర్రం ప్రవీణ్, గుండు నరేందర్ ,బాబు, పుర్మా భాస్కర్, జంగా సుదర్శన్ ,సిరీమర్తి ప్రశాంత్, గణేష్ ,సుంచు భాస్కర్ ,సుంచు రాములు, నోముల రవి, జంగ జానయ్య, కంటి నాగరాజు, ప్రకాష్ రెడ్డి, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రకళ, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

నేలపట్లలో పారిశుద్ధ్య వారోత్సవాల ముగింపు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



మండల పరిధిలోని నేలపట్ల, కుంట్లగూడెం గ్రామాలలో పారిశుద్ధ్య వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం ఎంపీటీసీ తడక పారిజాతమోహన్ నేత నిర్వహించారు. పారిశుద్ధ్య వారోత్సవాల సందర్భంగా నేలపట్ల, కుంట్లగూడెం గ్రామాలలో రోడ్లు, మురికి కాలువలు పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి శుభ్రం చేయించారు. అనంతరం నేలపట్ల గ్రామ రచ్చబండ వద్ద గ్రామసభ నిర్వహించి పారిశుద్ధ్య కార్మికులను ఎంపీటీసీ తడక పారిజాతమోహన్ నేత ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చౌట వేణు గోపాల్ గౌడ్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు ఏ.శ్రవణ్ కుమార్ బి.పృథ్వీరాజ్ పంచాయతీ కార్యదర్శులు ఏ.బ్రహ్మని యు.కిరణ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన మండలం వంగపల్లి మోటకొండూరు క్రాస్ రోడ్డు వద్ద గురువారం చోటుచేసుకుంది. సిఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 4:30 సమయంలో జనగాం నుంచి హైదరాబాద్ కారులో వెళుతుండగా వంగపల్లి మోటకొండూరు క్రాస్ రోడ్స్ లో రోడ్డు నిర్మాణం సరిగా లేకపోవడంతో టిస్08 హెచ్‌డబ్ల్యు 3746 నెంబరు గల కారు స్పీడ్‌గా వెళ్తూ, అదుపుతప్పి పల్టీ కొట్టడంతో హైదరాబాద్‌లోని దమ్మయిగూడకు చెందిన రాహుల్(21) అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన నలుగురికి గాయాలైనాయి. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

తాటిచెట్టు పైనుండి పడిన గీత కార్మికుడు

నవతెలంగాణ-రాజాపేట



తాటిచెట్టు పైనుండి పడి ఓ గీతకార్మికునికి తీవ్ర గాయాలైన ఘటన మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే.. బేగంపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు జామచెట్టు భాస్కర్ ఎప్పటిలాగే కల్లు గీసేందుకు చెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి జారిపడి గాయాల పాలయ్యాడు. గాయాల పాలైన భాస్కర్‌ను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితున్ని ప్రభుత్వం ఆదుకొని మెరుగైన చికిత్స అందించి రూ.10 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయాలని గీత కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకటయ్య కోరారు. చికిత్స పొందుతున్న భాస్కర్‌ను సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం పరామర్శించారు.

పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మెన్‌గా తాళ్ల వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-వేములపల్లి

శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా తాళ్ల వెంకటేశ్వర్లు గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని ఆమనగల్ గ్రామంలోని శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయం జిల్లాలో పేరొందిన ఆలయం. ఈ సందర్భంగా చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో పేరుందిన దేవాలయాల్లో రామలింగేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. రాజకీయాలకతీతంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

నవ తెలంగాణ -కొండమల్లేపల్లి



వాహనదారులు రోడ్లపై ట్రాఫిక్ నిబంధనలు పాటించాలనీ సిఐ ధనుంజయ గౌడ్, ఎస్ ఐ రామ్మూర్తిలు అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఆటో డ్రైవర్లకు, క్లోజర్ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనల పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణంలో రహదారిపై రోజు రద్దీగా ఉంటుందని వాహనదారులు రోడ్లకు ఇరువైపులా ఎక్కడబడితే అక్కడ వాహనాలను నిలపరాదని అదేవిధంగా బండి లైసెన్స్ ,ఆర్ సి, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని అన్నారు. పోలీసుల నిబంధనలు పాటించకపోతే చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

అరుపులు, కేకలతో దద్దరిల్లిన కౌన్సిల్

- మున్సిపల్ బడ్జెట్ రూ.87కోట్ల5లక్షల 50వేలు ఆమోదం

నవతెలంగాణ-సూర్యాపేట

అరుపులు, కేకలతో మున్సిపల్ బడ్జెట్ సమావేశం దద్దరిల్లింది.గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అధ్యక్షతన జరిగిన బడ్జెట్ సమావేశం అధ్యాంతం ఉత్కంఠగా మారింది. కాగా కౌన్సిల్‌కి జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సిహెచ్. ప్రియాంక లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇటీవలే బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో జాయిన్ అయిన కౌన్సిలర్లతో పాటు కాంగ్రెస్ కౌన్సిలర్లు మున్సిపాలిటీలో జరిగిన, జరుగుతున్న అవినీతి, అక్రమాలపై చైర్‌పర్సన్, వైస్ చైర్మెన్ అధికారులను ప్రశ్నించడంతో సమావేశం గందరగోళంగా మారింది. బడ్జెట్ సమావేశంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు పలు విషయాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బి.ఆర్.యస్ కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం తీవ్ర స్థాయికి చేరుకుంది. ఇరుపక్షాల కౌన్సిలర్లు ఒకరిపై ఒకరు మొత్తుకుంటూ, కేకలు వేస్తూ, బల్లలు చరుస్తూ మైకులను అడ్డుకుంటూ సమావేశంలో వారు ఆవేశంతో ఊగిపోయారు. వీరి అరుపులతో ఎం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అందరూ ఒక్కసారిగా మాట్లాడుతుండడంతో ఎవరేమీ



మాట్లాడుతున్నారో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయి. ఇదే క్రమంలో సమావేశంలోకి మీడియాను కూడా ఆహ్వానించాలని కాంగ్రెస్ కౌన్సిలర్లు పట్టుబట్టారు. మీడియాకు అనుమతి లేకుండా చేసిన జీవోను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మెన్ అధికారుల అవినీతి బయటకు పొక్కకుండా, మీడియాని రానివ్వకుండా అడ్డు కట్ట వేయటం ఏమిటని కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రశ్నించారు. గతంలో మున్సిపల్ సమావేశాలలోనికి మీడియాకు అనుమతి ఉండేదని, బీఆర్ఎస్ గవర్నమెంట్ వచ్చాక కరోనా పేరుతో ఆంక్షలు విధించారని, వెంటనే మీడియాకు అనుమతిస్తూ గతంలో ఉన్న జీవోను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. ఇలా సమావేశం రసాభాసగా మారుతున్న క్రమంలో కలెక్టర్ వెంకట్రావు జోక్యంతో 2024-25 సం? బడ్జెటు సమావేశము నిర్వహించారు.ఈ సమావేశంలో రాబోవు ఆర్థిక సంవత్సరం 2024-25 బడ్జెట్‌ను రూ.87కోట్లా 5లక్షల 50వేలు ఆమోదించింది. అందులో మున్సిపల్ సాధారణ నిధుల ద్వారా రూ.39.50 కోట్లు, డిపాజిట్లు ,ఋణములు పద్దు క్రింద రూ.4.05 కోట్లు ,వివిధ గ్రాంట్ల ద్వారా రూ.43.50 కోట్లు రాగలవని అంచనా వేశారు.జీతాలకు రూ.1450 లక్షలు, పారిశుద్ధ్య నిర్వహణకు రూ.398 లక్షలు, విద్యుత్ చార్జీల క్రింద రూ.299 లక్షలు, (రుణముల) ఇఎస్ఎల్ విద్యుత్ చెల్లింపు రూ.200 లక్షలు, గ్రీన్ బడ్జెట్ కింద రూ.395.05 లక్షలు కేటాయించారు. అదేవిధంగా ఇంజనీరింగ్ విభాగ నిర్వహణ కోసం రూ. 342 లక్షలు, సాధారణ పరిపాలనా వ్యయం క్రింద రూ.163 లక్షలు, పట్టణ ప్రణాళిక విభాగం ఖర్చు రూ.30 లక్షలు కేటాయించడం జరిగింది. విలీన గ్రామాలకు వివిధ అభివృద్ధి పనులకు రూ.224.00 లక్షలు, ప్రజా సౌకర్యాల పద్దు క్రింద రూ.82 లక్షలు, వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.367.45 లక్షలు కేటాయించారు. 2023-24 ఆర్థిక సంవత్సర సవరించిన బడ్జెట్ ఆదాయం రూ.104.04 కోట్లుగా ఆమోదిచనైనది.ఈ సమావేశంలో ఇన్‌చార్జి కమిషనర్ ప్రసాద్, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్,కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



లంబాడీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-బొమ్మలరామారం

లంబాడీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సేవాలాల్ జయంతి ఉత్సవాల సందర్భంగా మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం తిరుమలనాథ స్వామి ఆలయ ఆవరణంలో గురువారం జరిగిన సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. లంబాడా ఉద్యోగ సోదరులకు ప్రత్యేక సెలవు దినంగా ప్రకటించామని గుర్తు చేసారు. రానున్న రోజుల్లో సేవాలాల్ మందిరం నిర్వహిస్తామని పెద్ద ఎత్తున బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్,ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ బాల్ నర్సయ్య,ఎంపీటీసీ శ్రీహరి నాయక్,మాజీ సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఎస్టీసెల్ అధ్యక్షులు రాజు నాయక్,మహిళా అధ్యక్షురాలు సునీత నాయక్, నందరాజ్ గౌడ్, శ్రీరాముల నాయక్,రాజన్ నాయక్, పచ్య నాయక్,శ్రీను,ధీరావత్ రాజేష్ నాయక్, తదితర నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ ఎరువుల, పురుగుమందుల షాపులో తనిఖీ

నవతెలంగాణ-ఆలేరు టౌన్



ఎరువులు, పురుగు మందుల షాపు క్రయవిక్రయాల లావాదేవీలను ఏడిఏ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ఆలేరు పట్టణంలో శ్రీ లక్ష్మీనరసింహ, గ్రోమోరు, ఫ్యూచర్ క్రాఫ్ కేర్, బజ్జూరి విశ్వనాథం సీడ్స్ ఎరువుల షాపులతోపాటు, గోలనుకొండ పిఎసిఎస్, కొలను పాకలోని రాజరాజేశ్వరి, ఎరువుల షాపులను తనిఖీ చేశారు. ఎరువులు, పురుగుమందుల నిలువల రికార్డులను పరిశీలించారు. షాప్ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని దీప్తి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 1, 2, 3, 9, 19 వార్డుల్లో గురువారం సీసీ రోడ్లు, డ్రయినేజీ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు గుర్తించి వాటిని అంచెలంచెలుగా పరిష్కరిస్తానన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పాలకవర్గం సహకారంతో పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు కోరగోని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మి, బండమీది మల్లేశ్, పోలోజు శ్రీధర్‌బాబు, కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్, నాయకులు ఉబ్బు వెంకటయ్య, మొగుదాల రమేశ్‌గౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, సందగల్ల సతీశ్, చింతల వెంకట్‌రెడ్డి, కామిశెట్టి భాస్కర్, పల్చం సత్యం, ఊదరి నర్సింహ పాల్గొన్నారు.

పారిశుధ్య వారోత్సవాలు ముగింపు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలంలోని 26 గ్రామ పంచాయతీలలో పారిశుధ్య వాత్సవాలు గురువారం ముగింపు చేయడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.సందీప్ కుమార్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పారిశుధ్య వారోత్సవాల సందర్భంగా మురికివాడలు, విధులలో శుభ్రం చేయడం జరిగిందని చెప్పారు. పారిశుధ్య వారోత్సవాల ముగింపు సందర్భంగా గ్రామాల పరిశుద్ధ కార్మికులను శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగిందని బి.సందీప్ కుమార్ తెలిపారు. ప్రత్యేక అధికారులు, ఎంపీటీసీలు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

18న జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయిలో నిర్వహించు టాలెంట్ టెస్ట్ పోటీలకి విద్యార్థులు హాజరై జయప్రదం చేయాలని, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు కందుల నాగరాజ్, కాసుల నరేష్ తెలిపారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని కొల్లూరు గ్రామంలో టాలెంట్ టెస్ట్ కరపత్రాన్ని విడుదల చేశారు. ఫిబ్రవరి 18న ఆలేరులోని వెంకటరమణ కళాశాలలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష ఉదయం11:30 నుండి12:30 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కంతి విక్రమ్, నాయకులు కాముని ప్రణయ్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

అనిల్ కుమార్ యాదవ్ ఎన్నిక పట్ల హర్షం

నవ తెలంగాణ -కేతపల్లి

కాంగ్రెస్ పార్టీ రాజ్యసభకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ను ఎన్నిక చేయడం పట్ల కేతపల్లి మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు జటంగి లక్ష్మమ్మ , మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జటంగి వెంకట నరసయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానికంగా వారు విలేకరులతో మాట్లాడారు. బీసీ వర్గానికి చెందిన అనిల్ కుమార్ యాదవ్ ను రాజ్యసభకు నామినేట్ చేయడం, కాంగ్రెస్ పార్టీ ద్వారానే సామాజిక న్యాయం సాధ్యపడుతుందని చెప్పారు. అనిల్ కుమార్ యాదవ్ ఎన్నికకు సహకరించిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సోనియా గాంధీ రాహుల్ గాంధీ లకు కృతజ్ఞతలు తెలిపారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో కాంగ్రెస్ నాయకులు జటంగి సైదులు, జటంగి మల్లయ్య భయముత్తయ్య ఉన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ- దామరచర్ల

అక్రమంగా ఆంధ్రా ప్రాంతానికి తరలిస్తున్న 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని వాడపల్లి పోలీస్ లు గురువారం సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద పట్టుకున్నారు. ఇట్టి సమయంలో డ్రైవరు తన వాహనాన్ని వదిలి పారిపోయినాడు.వాహనాన్ని స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రవి తెలిపారు.

యువత స్వయం ఉపాధితో ఎదగాలి

నవతెలంగాణ - మద్దిరాల

యువత స్వయం ఉపాధితో ఎదగాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన పయ్యాల మహేష్ టి స్టాల్ ను ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు,జిల్లా నాయకులు రిటినేని శ్రీనివాస్,పచ్చిపాల వెంకన్నసురేష్,వల్లపు రమేష్,తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుని కుటుంబాన్ని ఆదుకున్న టాడి కార్పొరేషన్

- కేజీ కేఎస్ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న

నవతెలంగాణ- నల్లగొండ టౌన్



కనగల్ మండలం పర్వతగిరి గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు నకరికంటి శంకరయ్య వృత్తిరీత్యా తాడిచెట్టు ఎక్కుతూ ప్రమాద వశాత్తు జారి పడి కాలు చేతులు విరిగాయి. ఆసుపత్రుల ఖర్చుల సహాయంగా రూ.15వేల చెక్కులను టాడి కార్పొరేషన్ నుండి మంజూరు కాగా గురువారం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న బాధిత కుటుంబాలకు చెక్కును అందజేశారు. బాధితుడు వెంటనే స్పందించి ఆర్థిక సహకారం అందిస్తున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, తాడి కార్పొరేషన్ ఎండి ఉదయ్ ప్రకాష్ ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, సెక్షన్ ఆఫీసర్ పాముకుంట్ల రవీందర్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు లకి వారి కుటుంబ సభ్యులు, కల్లుగీత కార్మిక సంఘం నల్గొండ జిల్లా కమిటీ నుండి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సంఘం అధ్యక్ష కార్యదర్శులు యాదయ్య సోము ముత్యాలు, కులవృత్తి వ్యతిరేక పోరాట సంఘం నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్ కుమార్, చవగొని రమేష్, నాగరాజు, నకరికంటి చంద్రయ్య, రమణ, బాక్య రామచంద్రమ్మ, నకరికంటి శిరీష, తదితరులు పాల్గొన్నారు.

పురపాలిక ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ఆమోదం

- బదిలీపై వెళ్తున్న కమిషనర్ నీలికొండ వెంకటేశ్వర్లుకు సన్మానం

నవతెలంగాణ -నేరేడుచర్ల

నేరేడుచర్ల పురపాలక సంఘం 2024 -25 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రత్యేక సమావేశం మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. పురపాలక అభివృద్ధిపై చర్చించి రానున్న వేసవికాలం లో ప్రజలకు మంచినీటి వసతి, పారిశుద్ధ్యం పై తగు నిర్ణయాలు తీసుకున్నారు. సాధారణ ఆదాయం, మార్కెట్ ఫీజు, నీటి పన్ను, లైసెన్స్ ఫీజులు,తదితర రాబడితో 2417.90 లక్షల ఆదాయం సమకూరుందని దీనిలోసాధారణ పరిపాలన జీత బత్యాలు, ఇంజనీరింగ్ నీటి సరఫరా, శానిటేషన్ ప్రజారోగ్య కార్మికులు, పట్టణ ప్రణాళిక విభాగం తదితర ఖర్చులకు 2417.90 వ్యయం అవుతున్నట్లుగా అంచనా బడ్జెట్ ఆమోదం చేశారు.అనంతరం ఇప్పటివరకు మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన ఎన్ వెంకటేశ్వర్లు బదిలీ పై వెళ్తున్నందున కౌన్సిల్ సభ్యులు శాలువాలు కప్పి సన్మానించారు.ఈ కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, కొనతం చిన్న వెంకటరెడ్డి, బైరెడ్డి జితేందర్ రెడ్డి, రణపంగ నాగయ్య భాష, భానోతు లలిత, శానవాజ్, కుంకు సులోచన, నాగవేణి తదితరులు పాల్గొన్నారు



దేశవ్యాప్త సార్వత్రిక బందుకు డీవైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు



నవతెలంగాణ నల్లగొండ టౌన్

దేశవ్యాప్త సార్వత్రిక బందుకు డీవైఎఫ్ఐ సంపూర్ణ మద్దతుతెలియజేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ అన్నారు. గురువారం స్థానిక దొడ్డికొమురయ్య భవనంలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏట రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తా అని చెప్పి ఉద్యోగాల అవకాశాలు ఇవ్వకుండా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. కేంద్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు అన్నిటిని వెంటనే భర్తీ చేయాలన్నారు. శుక్రవారం జరిగే బందులో యువతీ యువకులు పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు గుండాల నరేష్, శ్రీనివాస చారి పాలాది కార్తీక్ కార్లపూడి రాము, మహేష్, పి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

నందికొండ నూతన కమిషనర్‌గా దండు శ్రీను

నవతెలంగాణ -మిర్యాలగూడ



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపల్ కమిషనర్‌గా దండు శ్రీను గురువారం బాధ్యతలు స్వీకరించారు.నందికొండ మున్సిపాలిటీలో ఇంచార్జ్ కమిషనర్ గా ఉన్న వీరారెడ్డి బదిలీపై వెళ్లడంతో, అతని స్థానంలో సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీలో కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న దండు శ్రీను బదిలీ పై గురువారం నాడు నందికొండ మున్సిపల్ కమిషనర్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు.అనంతరం మాట్లాడుతూ... నందికొండ మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

నాంపల్లి సీఐగా జలందర్ రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ



నాంపల్లి నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా జలంధర్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఉన్నత అధికారుల ఉత్తర్వుల మేరకు ఈయన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ నుండి,బదిలీపై నాంపల్లి సర్కిల్ కి వచ్చారు..ఇక్కడ సీఐ గా పనిచేసిన నవీన్ కుమార్ ను అధికారులు హెడ్ క్వార్టర్‌కు అటాచ్ చేశారు.బాధ్యతలు చేపట్టిన సీఐ జలంధర్ రెడ్డి కి ఎస్ఐ కే. రంగారెడ్డి,పోలీస్ సిబ్బంది,పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ ను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



సేవాలాల్ మహారాజ్ ఆశయాలు సాధించాలి: ఆర్డీఓ

నవతెలంగాణ-కోదాడరూరల్

సేవాలాల్ మహరాజ్ ఆశయాలను సాధించాలని ఆర్డిఓ సూర్యనారాయణ అన్నారు. గురువారం పట్టణం లోని హుజూర్నగర్ రోడ్డు లో గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలంలో ఏర్పాటుచేసిన సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గిరిజన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన ధన్యజీవి సేవాలాల్ అన్నారు. ఆయన త్యాగం తోనే గిరిజనులు విద్యా పరంగా సామాజికంగా అభివృద్ధి సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జడ్పిటిసి కృష్ణకుమారి, ఎంఈఓ సలీం షరీఫ్, సైదా నాయక్ హాజీ నాయక్, హనుమ నాయక్ ,నందలాల్ నాయక్, కోటియా నాయక్, రాజు నాయక్, లచ్చిరాం, డాక్టర్ దశరథ్ నాయక్, రవి నాయక్, జగ్గు నాయక్, భవ్ సింగ్ నాయక్, పద్మాబాయి, కనకమ్మ, కోదాడ కౌన్సిలర్లు, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

- జిల్లా విద్యా శాఖ అధికారి బోలారం భిక్షపతి

నవతెలంగాణ - చిట్యాల టౌన్



మండలంలోని వెలిమినేడు, గుండ్రాంపల్లి గ్రామాలలో ఉన్నత ప్రాథమిక పాఠశాలలను గురువారం జిల్లా విద్యాధికారి బోల్లారం భిక్షపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం ఏర్పాట్లను పరిశీలించి మెనూ ప్రకారం అందించాలని సూచించారు. జిల్లా విద్యా శాఖ అధికారి మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో ప్రతిభ పాఠవాలను పరిశీలించి పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ,మీ ఊరికి, జిల్లాకు మంచి పేరు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రదనోపాధ్యాయులు నర్సింహారెడ్డి , అంజిరెడ్డి, లింగయ్య , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ఎస్సై

నవతెలంగాణ -చండూరు

ఈనెల 11న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన 9 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి షోటొకాన్ కరాటే టోర్నమెంట్ లో స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి, మెడల్స్ సాధించారు. గురువారం గాంధీజీ స్కూల్లో ఏర్పాటుచేసిన అభినందన సభలో ఎస్సై ఉప్పు సురేష్ విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ ను అందించి అభినందించారు. మెడల్స్ తీసుకున్న వారిలో ఐదుగురు విద్యార్థులు ఐశ్వర్య, అన్నవరం, చక్రధర్, అనన్య, జ్ఞానేష్, నలుగురు సిల్వర్ మెడల్స్ శ్రీనిధి, విష్ణు, జోహాఫ్సీన్, మెహర్, నలుగురు విద్యార్థులు బ్రాంజ్ మెడల్స్ మదిహ, తరుణి, సాయి శ్రీ, సహస్ర లు ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతిరోజు దేశంలోని ఏదో ఒక ప్రాంతంలో బాలికలు, ఆడపిల్లలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. బాలికలకు చదువు ఒకటే సరిపోదని, వారు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు కరాటే ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, కరాటే ట్రైనర్ శ్రీధర్ సాగర్, ప్రిన్సిపాల్ చెరుపల్లి రామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ- నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని చీమలగడ్డ లో పొడి శెట్టి దొడ్డయ్య నూతనంగా నిర్మించిన విష్ణు గార్డెన్ ఫంక్షన్ హల్ ను గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

గురుకులంలో కొలువు సాధించిన నెల్లిబండ వాసి

నవ తెలంగాణ -నకిరేకల్



నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామానికి చెందిన కొత్తపల్లి రవి మహాత్మ జ్యోతిబాపూలే గురుకులంలో కొలువు సాధించారు. కాగా కొత్తపల్లి రవి చిన్నతనంలోనే తల్లిని కోల్పోవడంతో అమ్మమ్మ తాతయ్య వద్ద ఉంటూ విద్యాభ్యాసం పూర్తి చేశారు. 1-5 వరకు నెల్లిబండ ప్రాథమిక పాఠశాలలో, 6-10 వరకు నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఇంటర్ కాకతీయ జూనియర్ కళాశాల నకిరేకల్ లో, డిగ్రీ ఎంజీ కళాశాల నల్లగొండలో, పీజీ నిజాం కళాశాలలో చదువుకున్నారు. చిన్నప్పటినుండి ఎంతో కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగడంతో పాటు ఉద్యోగం సాధించడం చాలా సంతోషంగా ఉందని అమ్మమ్మ చింత పార్వతమ్మ తో పాటు గ్రామస్తులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దేవరకొండ మున్సిపల్ కమిషనర్‌గా భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ -దేవరకొండ



మున్సిపల్ కమిషనర్ గా సోలిపురం భాస్కర్ రెడ్డి గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా ఆయన చౌటుప్పల్ మున్సిపాలిటీ నుండి దేవరకొండకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన కమిషనర్ వెంకటయ్య వికారాబాద్ జిల్లా పరిగికి బదిలీ అయ్యారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | ఫిబ్రవరి 16, 2024 | www.navatelangana.com

తెలంగాణ బీసీవిద్యార్థి సేన జిల్లా ఇన్‌చార్జిగా పవన్ కళ్యాణ్



నవతెలంగాణ -చివ్వేంల

మండల పరిధిలోని తుల్జా రావు పేట గ్రామానికి చెందిన దొంగరి పవన్ కళ్యాణ్ ను తెలంగాణ బీసీ విద్యార్థి సేన సూర్యాపేట జిల్లా ఇన్‌ఛార్జి గా ప్రకటిస్తూ వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం ఆర్.కృష్ణయ్య చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దొంగరి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించినందుకు బీసీల అభ్యున్నతికి తన వంతుగా కృషి చేస్తానని , తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

మునగాల సీఐగా రామకృష్ణారెడ్డి

నవతెలంగాణ-మునగాల



మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా రామకృష్ణారెడ్డి గురువారం సిఐ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి బధ్రతల పరిరక్షణ కోసం పోలీ సులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడి ఎంతటివారైనా సహించేది లే దని హెచ్చరించారు.తమ సర్కిల్ పరిధి లోని మునగాల. నడిగూడెం. మోతె మండలాలకు చెందిన ప్రజలు.ప్రజా ప్ర తినిధులు వివిధ పార్టీల నాయకులు పోలీసులకు సహరించాలని కోరారు. అంతకు ముందు మునగాల ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి మర్యాద పూర్వకంగా సిఐని కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

20 టన్నుల పీడీఎస్ బియ్యం సీజ్

- నలుగురు అరెస్ట్
- నిత్యవసర సరుకుల దుర్వినియోగం చట్టం ,చీటింగ్ ప్రకారం కేసు నమోదు,
- ప్రజా ఆహార వ్యవస్థకు భంగం కలిగిస్తే పిడి యాక్ట్.....రాహుల్ హెగ్డే , ఎస్పీ



నవతెలంగాణ- సూర్యాపేట

జనగామ ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా తరలిస్తున్న 20 టన్నుల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న సంఘటన గురువారం పట్టణంలో చోటుచేసుకుంది.అదేవిధంగా ఖమ్మం జిల్లా కూసుమంచి వద్ద 10 టన్నుల ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకొని నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను ఎస్పీ వెల్లడించారు.కోదాడ పట్టణానికి చెందిన షేక్ మీరా అలీ చుట్టుపక్కల గ్రామాల్లో తక్కువ ధరకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తరలించి విక్రయిస్తున్నాడు.ఈ క్రమంలో పోలీసులకు నమ్మదగిన సమాచారం అందడంతో స్థానిక జనాగం ఎక్స్ రోడ్ వద్ద ఒక లారీనెంబర్ ఎపి-16-టి.వై-6316 నెంబర్ గల లారిలో రేషన్ బియ్యంతో వస్తుండగా లారీని ఆపి తనిఖీ నిర్వహించారు. పరిశీలించి చూడగా లారీలో సుమారు 20 టన్నుల బియ్యం ఉన్నట్టుగా గుర్తించారు. లారీ డ్రైవరు , క్లీనర్ లను విచారించగా లారీ కోదాడ పట్టణానికి చెందిన షేక్ మీరాఅలీదని ప్రజలను మోసాగిస్తూ తక్కువ దరకు బియ్యము కొనుగోలు చేసి హైదరాబాద్ కు తరలిస్తున్నట్లుగా చెప్పారు.ఇదిగాక మీరాఅలీ కి చెందిన లారిలో 20 టన్నుల ప్రభుత్వరేషన్ బియ్యము ను కూసుమంచి గ్రామంనుండి హైదరాబాద్ కు తీసుకెళ్తున్నామని వారు చెప్పడంతో పట్టణ ఎస్సై ప్రవీణ్ కుమార్ , సిబ్బంది ఖమ్మం జిల్లా కూసుమంచి గ్రామానికి వెళ్ళి అక్కడ తనిఖీ చేయగా, అక్కడ షేక్ మీరాఅలీకి చెందిన 3 అశోక్ లేలాండ్ వాహనాలలో సుమారు 10 టన్నుల ప్రభుత్వరేషన్ బియ్యంను స్వాధీనం చేసుకొని నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు.దీనిపై పట్టణ పోలీసు స్టేషన్ లో నిత్యావసరాల వస్తువుల దుర్వినియోగ చట్టం , చీటింగ్ చట్టం కింద కేసు నమోదు చేసినట్టు తెలిపారు. పరారీలో ఉన్న మరో నిందితున్ని పట్టుకుంటామని తెలిపారు.

ప్రజా సంక్షేమం దృష్ట్యా పీడీఎస్ బియ్యం లబ్దిదారులకు చేరాలి

ప్రభుత్వం ఒక మంచి లక్ష్యం, ఉద్దేశంతో పేద ప్రజల సంక్షేమం కోసం పీడీఎస్ బియ్యం ను అందిస్తుందని ఎస్పీ తెలిపారు. ఇవి లబ్దిదారులకు చేరాలని, వీటి పంపిణీలో అక్రమాలకు పాల్పడవద్దన్నారు. అక్రమ మార్గంలో అమ్మకాలకు పాల్పడవద్దని, రీసైక్లింగ్ చేయొద్దని హెచ్చరించారు. అక్రమ రవాణాను క్షేత్ర స్థాయిలో అరికట్టడానికి సంబంధిత అధికారులతో సమన్వయంతో నిరంతరం కృషి చేస్తామని అదేవిధంగా మిల్లర్లపై, అంతరాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్‌పై పోలీస్ నిఘాఉంటుందని పేర్కొన్నారు. సివిల్ సప్లై అధికారులతో సమన్వయం చేసుకుని వీటి అక్రమ రవాణా, అక్రమ వ్యాపారాలను అరికట్టడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్,యస్సై ప్రవీణ్ కుమార్, సిబ్బంది కర్నాకర్, కృష్ణ, సైదులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి

- స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధితో ముందుకు సాగుతుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం రామన్నపేట పట్టణంలో రూ20 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు, మండలంలోని సిరిపురం గ్రామంలో పది లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు, వెల్లంకి గ్రామంలో 15 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. రామన్నపేట పట్టణంలో అన్ని రకాల మౌలిక వసతులను కల్పించి ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అనంతరం మండలంలోని వెల్లంకి గ్రామ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వెల్లంకి గ్రామంలో కేక్ కట్ చేయించి మహేందర్ రెడ్డికి ఎమ్మెల్యే వేముల వీరేశం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్ ఎంపీడీవో భూక్య యాకూబ్ నాయక్, సీఐ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాది శోభ రాణి, ఎంపీటీసీలు ఎండి రేహాన్, బడుగు రమేష్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, జినుకల ప్రభాకర్, పున్న రమేష్, మాజీ సర్పంచ్ లు గోదాసు శిరీష పృథ్వీరాజ్, గుత్త నరసింహారెడ్డి, పున్న నరసింహ, పూస బాల నరసింహ, ఎండి అక్రమ్, జేల్లా వెంకటేష్, కొమ్ము శేఖర్, మాజీ ఎంపిటిసి సాల్వేరు రోజా లింగం, ప్రవీణ్, ఎడ్ల సురేందర్ రెడ్డి, లెంకల ప్రవీణ్, తదితరులున్నారు.

చరిత్ర, సంస్కృతి వైవిధ్యాన్ని ప్రదర్శించిన పినాకిల్ విద్యార్థులు



నవతెలంగాణ -నేరేడుచర్ల

పట్టణంలోని పినాకిల్ పాఠశాలలో వేలాది సంవత్సరాల చరిత్ర సాంస్కృతిక వైవిధ్యాన్ని, చారిత్రక వారసత్వాన్ని, సర్వ సంస్కృతుల నేల ఇండియా అని,మత సహనాన్ని భవిష్యత్ తరాలకు తెలిపేందుకు గురువారం"సంస్కృతి' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యం,సంగీతం వేష ధారణ,తమ కళలు, మాండలికాల ద్వారా చరిత్ర, సంస్కృతిని తెలియజేశారు.ఈ సందర్భంగా పినాకిల్ విద్యాసంస్థ అధినేత మదార్ మాట్లాడుతూ... నేటి కాలంలో చాలామంది చరిత్ర సంస్కృతి గత కాలపు అవశేషాలుగా చూస్తున్నారని,అవి మన నుండి వేరుగా పరిగణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, ప్రియమైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్య, అహింసల పునాదులపై ఉత్తమ సమాజ స్థాపకుడు సంతు సేవాలాల్



- ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్ పల్లి

సత్యం, అహింసల పునాదులపై ఎదిగిన ఉత్తమ సమాజ స్థాపకుడు సంతు సేవాలాల్.అని ఎంజి యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి. పేర్కొన్నారు. గురువారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎస్సీ ఎస్టీ సెల్ సారథ్యంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ 285 వ జయంతికి ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అత్యంత వెనుకబడిన బంజారా సమూహాలను జ్ఞాన బోధతో తాత్విక పునాదినిచ్చిన దారి దీపం సంత్ సేవాలాల్ అని ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి కీర్తించారు. విద్యార్థి లోకం సంతు సేవాలాల్ ఉత్తమ సమాజానికి ప్రతిపాదించిన విలువల ప్రేరణగా ముందుకు సాగాలని సూచించారు. కేవలం జ్ఞానం మాత్రమే మనిషిని సమానత్వం వైపు నడిపిస్తుందని నానార్చనకు కూడిన విద్యార్థులు చక్కని సమయపాలనతో అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని జీవితాలను మలుచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన నెహ్రూ యువ కేంద్ర నల్గొండ జిల్లా బాధ్యులు భూక్య ప్రవీణ్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు అత్యున్నత లక్ష్యాల ఏర్పరచుకొని వాటి సాధనకు సంకల్పంతో ముందుకు సాగాలన్నారు. యువతలో నానాటికి అవలక్షణాలలో సోషల్ మీడియాకు అత్యంత ప్రమాదకారిగా పరిణమించిన దృష్ట్యా సాంకేతికతను మన భవిష్యత్తుకు ఉపయుక్తంగా మలుచుకొని ముందుకు సాగాలన్నారు.సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి,, ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డా మద్దిలేటి పసుపుల, కళాశాలల ప్రిన్సిపాల్ లు డా కె ప్రేమ్సాగర్, శ్రీమతి కె అరుణప్రియ, పాలక మండలి సభ్యులు ఆచార్య, ఆచార్య ఆకుల రవి, డా సురేష్ రెడ్డి తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

బంజారాల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్

ఆర్డీవో సిహెచ్ కృష్ణయ్య

సూర్యాపేట:బంజారాల ఆరాధ్యుడు సంతు సేవాలాల్ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ఆర్డీవో సిహెచ్ కృష్ణయ్య అన్నారు. సంత్ సేవాలాల్ 285 వ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వం ఆధ్వర్యంలో గురువారం స్థానిక బంజారా భవన్ లో అధికారికంగా నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సేవాలాల్ గిరిజనులను ఐక్యంగా ఉంచేందుకు ఎనలేని కృషి చేశారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సేవాలాల్ జయంతి అధికారిక కార్యక్రమంలో పాల్గొనే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.



అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సేవాలాల్ జయంతి సందర్భంగా ప్రభుత్వం ఆప్షనల్ హాలిడేగా ప్రకటించడం హర్ష నియమన్నారు. అంతకు ముందు బోగ్ బండారు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఉత్సవ కమిటీ కన్వీనర్ ధరావత్ వీరన్న నాయక్, లూనావత్ పాండు నాయక్, బిక్షం నాయక్, చివ్వెంల ఎంపీపీ కుమారి బాబు నాయక్, ధరావత్ మంగ్యా నాయక్ ,ధరావత్ అజయ్ నాయక్, నాగు నాయక్, బాలు నాయక్, ధారాసింగ్, లచ్చిరాం నాయక్, లాలూ నాయక్, వెంకన్న నాయక్, వస్త్రం నాయక్, మోతిలాల్ హుస్సేన్ నాయక్, గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి చేయూత

నవతెలంగాణ -చివ్వెంల



మండల పరిధిలోని గుంజలూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ మహిళ కార్యకర్త మొలుగూరి నర్సమ్మ (70) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది... ఆమె కుటుంబానికి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రూ.10 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు. ఇప్పటి నుండి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు..కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు సుంకరి ఉపేందర్, మాజీ ఉపసర్పంచ్ పెద్ది అంజయ్య, మాజీ వార్డు మెంబెర్ ఐతరాజు రాంమల్లు, ఎక్కటి శ్యామ్ సుందర్ రెడ్డి, కొనకంచి శ్రీనివాస్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంను ఆహ్వానించిన ఐఎన్‌టీయూసీ నాయకులు

నవతెలంగాణ-హుజూర్ నగర్



ఈనెల 18న ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి సంజీవరెడ్డి జన్మదిన సందర్భంగా నిర్వహించే కార్యక్రమానికి రావాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించినట్లు ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్ తెలిపారు గురువారం అసెంబ్లీ చాంబర్లో సీఎంను కలిసి ఆహ్వానించామని రాష్ట్రంలో ఐఎన్టీయూసీ బలోపేతానికి సహకరించాలని విద్యార్థి చేసినట్లు ఆయన తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వి భాస్కర్ రెడ్డి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎడ్యునెట్ ఫౌండేషన్ సహకారంతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఎంజీయూ ఒప్పందం

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

సాంకేతిక , కంప్యూటర్ రంగంలో విద్యార్థుల్లో నైపుణ్య అభివృద్ధికి కృషి చేస్తున్న ఎడ్యు నెట్ సంస్థతో గురువారం ఎంజీ యూనివర్సిటీ ఒప్పందం కుదుర్చుకున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయబోయే 16 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సులో ఎంజీయూ ఒకటిగా నిలవనుంది. టాస్క్, ఎడ్యునెట్ ఫౌండేషన్ సంయుక్త సమర్పణలో ఏర్పాటు చేయబోవు ఈ సెంటర్ ద్వారా అధునాతన సదుపాయాలతో కూడిన కంప్యూటర్ ల్యాబ్ ద్వారా ఎంసీఏ , ఇంజనీరింగ్ సిఎస్ఇ విద్యార్థులకు అత్యాధునిక సాప్, మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.అనంతరం ఒప్పంద పత్రాలను పరస్పరం పంచుకున్నారు. ఎంజియు ప్లేస్మెంట్ సెల్ మరియు ఐక్యూ ఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఒప్పంద కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలవాల రవి, ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా వై ప్రశాంతి, డా మిరియాల రమేష్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రేఖ, జయంతి, సుధా సంధ్య, మానస, దుర్గాప్రసాద్ మరియు సంస్థల ప్రతినిధులు రవీందర్ సింగ్ మరియు వాహెద్ షేక్, టాస్క్ ప్రతినిధి ప్రదీప్ రెడ్డి, సుధీర్‌పాల్గొన్నారు.

20న జర్నలిస్టుల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నాగారం

ఈనెల 20వ తేదీన తుంగతుర్తి నియోజకవర్గంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే టి యు డబ్ల్యూ జే ఐ జే యు సూర్యాపేట జిల్లా జర్నలిస్టుల సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శంకరమంచి రవీందర్ శర్మ కోరారు. గురువారం నాగారం మండల జర్నలిస్టులకు సర్వసభ్య సమావేశ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వీరమల్లు శ్రీనివాస్ నరేష్ వెంకన్న భాష లక్ష్మణ్ పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీతిరుపతమ్మ గోపయ్య జాతర పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య జాతర పోస్టర్‌ను దేవాలయ కమిటీ చైర్మెన్ మోదుగు నర్సిరెడ్డి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ జాతర ఉత్సవాలు ఈ నెల 24 నుండి 29 వరకు జరుగుతాయన్నారు. 22న శిఖర పోతురాజు శ్రీ చక్రయాత్ర ప్రతిష్టా మహెూత్సం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అందరూ కలిసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, గుర్రం అమృతారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బిజీగ గోపి, దేవాలయ వైస్ చైర్మన్ దేశ గాని రాజీవ్ గాంధీ, కీర్తి వెంకట్రావు, యలమంచయ్య అనంతుల అంజయ్య, గొట్టిపర్తి గోవిందయ్య, బొమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, జాల సైదులు, జూలకంటి రాజశేఖర్ రెడ్డి, వెన్న అమృత రెడ్డి, కీర్తి వెంకట్రావు, రాములు, మారోజు వేణు, సీతారాములు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

103 కెమెరాలతో చెరువు గట్టులో నిఘా

- డీఎస్పీ శివరాం రెడ్డి

నవతెలంగాణ - నార్కట్‌పల్లి



మండల పరిధిలోని చెరువులో గల గట్టులో గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నేటి నుంచి జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా 103 సీసీ కెమెరాలతో 10 50 మంది సిబ్బందితో నిఘా ఏర్పాటు చేసినట్లు నల్లగొండ డిఎస్పి శివరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం గట్టుపై బ్రహ్మోత్సవ ల ఏర్పాట్లను సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు పోలీస్ శాఖ రక్షణ కల్పిస్తుందన్నారు.ఆర్డిఓ అధికారులతో రివ్యూవార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై నల్లగొండ ఆర్డిఓ రవి అధికారులతో గట్టుపై సమావేశం నిర్వహించారు. దేవస్థానం కార నిర్వహణ అధికారి తహసీల్దార్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఎంపీఓలతో సౌకర్యాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఎల్.వెంకటేశ్వరరావు కార్య నిర్వాహణాధికారి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ



నవతెలంగాణ -చౌటుప్పల్

మండలంలో ఉష ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆర్థిక సహకారంతో కేపీ ఫౌండేషన్ సౌజన్యంతో చౌటుప్పల్‌లోని అర్హులైన 10 మంది మహిళలకు గురువారం కుట్టు మిషన్లు పంపిణీచేసినట్టు ఆ సంస్థ డిప్యూటీ మేనేజర్ టి.రాజ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది మంది మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఇప్పించి, భోజన వసతి కల్పించి, 9 రోజులపాటు మెళకువలు నేర్పించామని తెలిపారు. శిక్షణ పూర్తిచేసుకున్న వారికి ఉచితంగా ఉష కంపెనీ నుండి కుట్టు మిషన్లు, పుస్తకాలు, మెటీరియల్స్, సర్టిఫికెట్స్ పంపిణీచేశామన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణప్రసాద్, శశికుమార్, షరీఫ్ ఉన్నీసా, నర్సింహాచారి, మహిళలు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు



హుజూర్‌నగర్:పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత రక్షణ సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలపై పట్టణంలోని జూనియర్ కళాశాలలో గురువారం ఎస్ఐ ముత్తయ్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ముత్తయ్య మాట్లాడుతూ మహిళలు విద్యార్థులు ఇవి టీజింగ్ గురైతే షీటీం వెంటనే స్పందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు దేశవ్యాప్త గ్రామీణ బందును జయప్రదం చేయండి

నవతెలంగాణ - నార్కట్ పల్లి

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలనిసిపిఐ(ఎం)మండల కార్యదర్శి చెరకు పెద్దులు పిలుపునిచ్చారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతు చట్టాలను వెనక్కి తీసుకొని రైతులకు కనీస మద్దతు ధరను చట్టం చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పి ఈ దేశానికి అన్నం పెట్టే రైతుల మీద శత్రు దేశ సైనికుల మీద దాడి చేసిన విధంగా సైన్యం తోటి డ్రోన్లతోటి దాడులు చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. దేశంలో 70 ఏళ్లుగా కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో లేబర్ కోడ్లను తీసుకువచ్చి పెట్టుబడి దారి వర్గాలకు కార్మికుల శ్రమను దోచి పెడతా ఉంది గ్రామీణ పేదలకు ఎంతో కొంత ఉపయోగకరంగా ఉన్న టువంటి ఉపాధి హామీ పథకానికి క్రమేపి నిధులు తగ్గిస్తూ ఈ పథకాన్ని రద్దు పరిచేప్రయత్నం చేస్తుందన్నారు. దేశ వ్యాప్త బందులో కార్మిక కర్షక ఉద్యోగ మేధావులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దండు రవి తదితరులు పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదించిన ఇగ్బాల్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

యాదగిరిగుట్ట మండల మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు గుజ్జల శ్రీకాంత్ రెడ్డి వివాహం గురువారం జరగగా, నుతన వధూవరులను సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ ఇక్బాల్ అక్షింతలు వేసి ఆశీర్వదించారు .వివాహ మహొత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చేన్న రాజేష్ శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

మండలంలోనీ బొందుగుల గ్రామంలోని మర్ల కనకరాజు ,నగపురీ యాదయ్యలు ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ చైర్మన్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో 50 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బి. శ్రీకాంత్, బాలయ్య, నాగరాజు, నరసయ్య పాల్గొన్నారు.

జాంబవ మహాసేన ఆర్థిక సాయం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని నీర్నంల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నోముల లింగమ్మ కుటుంబానికి గ్రామానికి చెందిన జాంబవ మహాసేన కమిటీ గురువారం లింగమ్మ కుటుంబ సభ్యులకు 13,200 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జాంబవ మహాసేన కమిటీ సభ్యులు నోముల యాదగిరి, నోముల ప్రవీణ్, నోముల శంకరయ్య, సుదర్శన్, నోముల వంశీ, చిప్పలపల్లి రవి, నోముల లింగయ్య, నోముల నరసింహ, చిప్పలపల్లి లక్ష్మయ్య, నోముల ప్రతాప, నోముల శంకరయ్య, నోముల కృష్ణ, నోముల రాములు, నోముల పెద్ద రాములు, నోముల మురళి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ పోరాటానికి సన్నద్ధం కావాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఎస్సి వర్గీకరణ పోరాటానికి సన్నద్ధం కావాలని ఎంఆర్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామక్రిష్ణ కోరారు. భువనగిరి పట్టణంలో 19న జరుగబోయే పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం జయప్రదం కై గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో పట్టణ అధ్యక్షులు ఆకారపు లక్ష్మీ నారాయణ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,జాతీయ నాయకులు మంద శంకర్ ,జిల్లా నాయకులు భూడిద జానీ, ఎం ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు , ఎంఆర్ పిఎస్ జిల్లా కార్యదర్శి కుశంగుల కుమార్,మండల అధ్యక్షులు సుంచు ప్రేమ్ కుమార్ ,మండల నాయకులు మాటూరి నవీన్,మాటూరి సురేష బూడిద కరుణాకర్ పాల్గొన్నారు.



సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం ఎనగండితండ గ్రామంలో గురువారం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలు తాజా మాజీ సర్పంచ్ కరంటోతు నరసింహ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నర్వహించారు.ఈ సందర్భంగా కరంటోతు నరసింహ నాయక్ మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గురును లంబాడీల కుల దైవంగా ఆరాధిస్తామని అన్నారు.అనంతరం సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ లచ్చు నాయక్,శంకర్ నాయక్,రాజు నాయక్,భాస్కర్ నాయక్,బోడియా నాయక్,కృష్ణ నాయక్,శ్రీను నాయక్,మహేష్ నాయక్ మాజీ వార్డు మెంబర్లు,కో-ఆప్షన్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-తుర్కపల్లి

మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన యాట గోవర్ధన్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మాదాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన,1993-94 సంవత్సర పదవ తరగతి విద్యార్థులు ఈ విషయాన్ని తెలుసుకొని ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని తమకు తోచిన విధంగా కొంత ఆర్థిక సహాయం గురువారం భార్యకు అందజేశారు.అనంతరం ఆ కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలోరాజుచారి, జంగయ్య బ్రహ్మచారి, సదానందం, నవీన్, కన్యకా పరమేశ్వరి, ధనలక్ష్మి, సువర్ణ, ఉమారాని పాల్గొన్నారు.

29 నాటికి సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రైస్ మిల్లర్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు 2022-23 యాసంగి కస్టం మిల్లింగ్ రైస్ (సి ఎం ఆర్) లక్ష్యాన్ని ఈ నెల 29 నాటికి నూటికి నూరు శాతం పూర్తి చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశించారు. గురువారం ఆయన తన ఛాంబర్ లో సీఎంఆర్ పై పౌరసరఫరాల అధికారులు, ఎఫ్ సిఐ అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎంఆర్ పూర్తి చేయడానికి ఈనెల 29 చివరి తేదీ గా నిర్ణయించడం జరిగిందని, అందువల్ల రైస్ మిల్లర్లు రైస్ మిల్లు వారిగా కేటాయించిన సీఎంఆర్ లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రైస్ మిల్లర్లకు కేటాయించిన బాయిల్డ్ రైస్ లక్ష్యాన్ని సైతం పూర్తిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, ఎఫ్ సిఐ క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ శ్రీనివాస్, ఎస్ డబ్ల్యూ సి మేనేజర్ నరసింహ,రైస్ మిల్లర్ల అసోసియేషన్ నల్గొండ అధ్యక్షులు నారాయణ, మిర్యాలగూడ అధ్యక్షులు శ్రీనివాస్, ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

యువత గంజాయి మత్తు బారిన పడకుండా చూడాలి

నవతెలంగాణ-రాజాపేట

యువత గంజాయి మత్తు బారిన పడకుండా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా నడుచుకోవాలని రాజపేట ప్రత్యేక అధికారి దినకర్ కోరారు. గురువారం రాజపేట గ్రామపంచాయతీ ఆవరణలో పారిశుద్ధ్య వారోత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభ లో ఆయన పాల్గొని మాట్లాడారు. గంజాయి సమాచారం తెలిసినవారు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందిని, అంగన్వాడి, ఆశ,ఎ. ఎన్.ఎం. ఇతర గ్రామపంచాయతీ పరిధిలోని ఉద్యోగులను చేనేత శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. పంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కూతల నాగవేణి, దాచేపల్లి రాజు, తాజా మాజీ సర్పంచ్ తాడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులునమిల మహేందర్ గౌడ్, మాజీ సర్పంచి సోమసాని రాజమల్లయ్య, గౌటే లక్ష్మణ్, నమిల కేదారి, పెద్దోళ్ల ప్రభాకర్ రా0గళ్ళ శ్రీనివాసులు, ఎర్ర గోకుల జస్వంత్, బెడిద వీరేశం, నరిశెట్టి కరుణాకర్, రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ ,చీర మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మ బిక్షం ఆశయ సాధనకు పాటుపడాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



ఆలేరుటౌన్‌లో..

ఉమ్మడి నల్లగొండ మాజీ ఎంపీ, సిపిఐ నేత కామ్రేడ్ స్వర్గీయ బొమ్మ గోని ధర్మ భిక్షం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. గురువారం సిపిఐ మండల కార్యదర్శి గోడల నాగభూషణ్ గౌడ్, అధ్యక్షతన జరిగినసిపిఐ మండల జనరల్ బాడీ సమావేశానికి జిల్లా కార్యదర్శి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పని వారల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఏఎంఎంఆర్ చౌరస్తాలో నిర్వహించిన ధర్మబిక్షం 102 జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించి మాట్లాడారు. దేశవ్యాప్తంగా లక్షలాదిమంది గీత కార్మికులను ఐక్యపరిచి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేశాడు అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలోనూ సమగ్రమైన చట్టాలు తీసుకొచ్చేందుకు ధర్మ బిక్షం కృషి చేశారన్నారు. ఇప్పుడున్న తెలంగాణ రాష్ట్రంలో ధర్మ బిక్షం జీవితాంశాన్ని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని శ్రీరాములు ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొత్తగా నిర్మాణం అయ్యే ప్రాజెక్టులకు, రిజర్వాయర్లకు ధర్మ బిక్షం పేరు పెట్టాలని శ్రీరాములు ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో పని సంగం జిల్లా కార్యదర్శి బాబు బండి యాదగిరి కట్కూరు సత్యనారాయణ తంతెనపల్లి బసవయ్య



భువనగిరిలో..

సుదర్శన్ సురకంటి సాయిరెడ్డి మిరియాల కృష్ణమూర్తి నరసింహ యాదగిరి గీత పనివారిలో సంఘం నేత లు, సిపిఐ మండల, పట్టణ నాయకులు ధర్మబిక్షం అభిమానులు పాల్గొన్నారు.

భువనగిరి:

స్వాతంత్ర్య సమరయోధుడు, సాయుధ పోరాట నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మ బిక్షం 102వ జయంతిని గురువారం జిల్లా కేంద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిపారు. ధర్మ బిక్షం చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పూలమాల వేసిన అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తుపుల అభిలాష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, విద్యార్థి నాయకులు సూరారం జానీ హమాలి నాయకులు చొప్పరి సత్తయ్య చిక్క నరసయ్య, దండు శాంతమ్మ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ :

బొమ్మగాని ధర్మబిక్షం 105వ జయంతి ఆలేరు పట్టణంలో గురువారం సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి గుట్టిపాముల శ్రీనివాసరాజు, యాదపాక కిష్టయ్య, తుమ్మ నాగమణి ,జానపద లక్ష్మి, మాటూరి జానమ్మ ,చింతకింది వాసు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్:

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో బొమ్మగాని ధర్మబిక్షంగౌడ్ 102వ జయంతిని గౌడసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణకేంద్రంలోని ధర్మబిక్షంగౌడ్ విగ్రహానికి గౌడసంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధర్మబిక్షం పేద ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, తొర్పునూరి వెంకటేశ్‌గౌడ్, ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, చెవగోని వెంకటేశ్‌గౌడ్, ఉడుగు మల్లేశ్‌గౌడ్, ఉప్కాగుల శ్రీశైలం, చెరుకు లింగస్వామి, బొంగు రమేశ్, తొర్పునూరి రవిగౌడ్, లింగస్వామి, బొడిగె బాలకృష్ణ, రాజపేట అశోక్, సుర్వి నర్సింహాగౌడ్, సందగల్ల సతీశ్, పబ్బు శ్రీకాంత్, చింతకింది గణేశ్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట:

ప్రజల కోసం మరణించే వరకు పనిచేసిన గొప్ప వ్యక్తి ధర్మబిక్షమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ లు అన్నారు. గురువారం ధర్మబిక్షం జయంతిని పట్టణంలోని సిపిఐ కార్యాలయం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్ ,ఏఐటియు సి జిల్లా జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య నాయకులు గోపగాని రాజు ,పేరబోయిన బంగారు ,మాటూరు మల్లయ్య ,ఆరె పుష్ప ,మద్దూరి భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.